# నినాదం


నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 81 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

**మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి**



భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల గురువారం బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.

- బెంగుళూరు, డిసెంబర్ 11 (నినాదం)

2

# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

## భారీగా తరలి వచ్చి ఓటేసిన గ్రామీణం

**84.28 పోలింగ్ నమోదు.. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్**

**మూడుచోట్ల లాటరీలో సర్పంచ్‌ల ఎన్నిక**

**అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారుల జయకేతనం**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటి గంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.

- హైదరాబాద్, డిసెంబర్ 11 (నినాదం)



తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఇకపోతే పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూల్లో బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా..

...మిగతా 2లో



## కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

**ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ**

**మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం**

**'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలు దేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు.**

- న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)

ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. ఢిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీ

...మిగతా 2లో



## తెలంగాణ బీజేపీ ఎంపీలపై మోడీ సీరియస్

**ఇకనైనా విబేధాలు వీడి ఉమ్మడిగా పనిచేయాలని హితవు**

తెలంగాణ బీజేపీ ఎంపీలపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్డీఏ ఎంపీలతో మోడీ అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన.. తెలంగాణలో బీజేపీ ఎంపీలు సరైన ప్రతిపక్షపాత్ర పోశించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పార్టీ ఎందుకు వెనుకబడిందని ప్రశ్నించారు.

- న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



**శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు**

**అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్, డిసెంబర్ 11 (నినాదం):**
శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు

...మిగతా 2లో

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

**కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం**




2

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది.

- న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)

## వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

- సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి
- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు

2



## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా...

**కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**హైదరాబాద్, డిసెంబర్ 11 (నినాదం):**
తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని.. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. ఆ భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని

..మిగతా 2లో





## ఇండిగో బంపర్ ఆఫర్

**ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)**
కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ

...మిగతా 2లో



## లోక్‌సభలో ఈ-సిగరెట్ దుమారం

**అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన.. స్పీకర్ ఆగ్రహం**

2



## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

**సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)**
ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో

...మిగతా 2లో

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం



**లోయలో పడ్డ ట్రక్కు.. 22 మంది దుర్మరణం ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

2

## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

**రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు**

- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి
- 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు
- 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

5





## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ప్లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్‌లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణ మధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ`శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

## ఇండిగో బంపర్ ఆఫర్

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన విమానాలలోప్ర లయాణించేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చనీ తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

మొదటి పేజీ తరువాయి

కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమారను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్దార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

## లోక్‌సభలో ఈ-సిగరెట్ దుమారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం):**

పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ–సిగరెట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ`సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ`సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ–సిగరెట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుడు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ`సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ`సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

## థాయిలాండ్‌లో లూథ్రా సోదరుల అరెస్ట్

### త్వరలోనే భారత్‌కు అప్పగించనున్న అధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం):**

గోవా నైట్‌క్లబ్‌లో ఇటీవల భారీ అగ్ని ప్రమాదం సంభవించి 25 మంది మృతికి కారణమైన.. ఆ క్లబ్ యజమానులు అరెస్ట్ అయ్యారు. ప్రమాదం జరిగిన గంటల వ్యవధిలోనే ఓనర్లు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా సోదరులు విదేశాలకు తరలివెళ్లారు. పరారీలో ఉన్న వారిని తాజాగా థాయ్‌లాండ్‌లో అక్కడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 6న రాత్రి 'బిర్క్ బై రోమియో లేన్ క్లబ్'లో ఈ ప్రమాదం జరగ్గా.. కొన్ని గంటలకే నిందితులైన లూథ్రా సోదరులు పరారయ్యారు. డిసెంబర్ 7న తెల్లవారుజామున 5:30 గంటలకు థాయిలాండ్‌లోని పుకెట్ వెళ్లే ఇండిగో ఫ్లైట్ ఎక్కి విదేశాలకు పారిపోయి నట్టు తేలింది. దీంతో గాలింపు చర్యల్లో భాగంగా వారిపై లుక్‌అవుట్ నోటీసులు జారీచేశారు. ఈ నేపథ్యంలో వారి పాస్‌పోర్టు(ఖజీబ బనీసబి)లు సస్పెండ్ చేశారు అధికారులు. కాబట్టి వారు చట్టం ప్రకారం ఆ దేశంలో ఉండటానికి అనర్హులు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అరెస్టైన లూథ్రా సోదరులను త్వరలోనే భారత్‌కు తరలించే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# తెలంగాణ బీజేపీ ఎంపీలపై మోడీ సీరియస్

మొదటి పేజీ తరువాయి





ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నా తెలంగాణలో వెనకబడటంపై అసంతృప్తి వ్యక్తం వ్యక్తం చేశారు. ఇకనైనా విబేధాలు వీడి ఉమ్మడిగా పనిచేయాలని హితవు పలికారు. రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగేలా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా అసదుద్దీన్ సోషల్ మీడియా టీమ్ యాక్టివ్ గా పనిచేస్తోందని ఉదాహరించారు. ఎంపీల తీరు మారాలని, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని హితబోధ చేశారు. ఏపీలో చంద్రబాబు పాలన బాగుందని ప్రశంసలు కురిపించారు. అందుకే ఏపీకి పెట్టుబడులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. ఇదిలా ఉంటే తెలంగాణలో మొత్తం ఎనిమిదిమంది బీజేపీ ఎంపీలు ఉన్న సంగతి తెలిసిందే. అంటే రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌తో సమానంగా బీజేపీ ఎంపీలు ఉన్నారు. కానీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పార్టీ బలోపేతం విషయంలోనూ పెద్దగా దృష్టి పెట్టడంలేదనే విమర్శలు సైతం వస్తున్నాయి. ఇక ప్రధాని క్లాస్ తో ఎంపీల పనితీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

## ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

### వాణిజ్య సంబంధాలపై చర్చించినట్లు సమాచారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా ఆసక్తి రేపుతోంది. భారత్`అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం. అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడిరచాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

# ముగిసిన తొలివిడత పంచాయతీ పోలింగ్

మొదటి పేజీ తరువాయి

ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇక మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోటీ చేస్తుండగా.. 12, 960 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే, ఒక గ్రామ పంచాయతీ, పది వార్డుల్లో ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 56,19,430 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 27,41,070, మహిళలు 28,78,159, ఇతరులు 201 మంది ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్‌ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారుల ను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్టు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను పరిశీలించనున్నట్లు చెప్పారు. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగించిట్లు చెప్పారు.మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది. భద్రాద్దరి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది.

ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరంపల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్కచెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్థి మరాఠి రాజ్ కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.



## కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

మొదటి పేజీ తరువాయి

పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

### రెండోరోజున పెద్దఎత్తున తరలిరాక




**హైదరాబాద్, డిసెంబర్ 11 (నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్ట్స్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరికృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్ `ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్`ఛేదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.



## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

### లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నినాదం):**

దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో–చైనా సరిహద్దు వెంబడి ఉన్న హయులియాంగ్–చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

మొదటి పేజీ తరువాయి

చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడిరగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అఠ. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కబ్జా చేసినట్లు రుజువు చేస్తే జైలుకెళతా...

మొదటి పేజీ తరువాయి



చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలాసార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిరదని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు. దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడతానంటూ కవిత స్పష్టం చేశారు.

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడిరచింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

## వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి

### సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి.... మహిళలకు మమతా బెనర్జీ పిలుపు

**కోల్‌కతా, డిసెంబర్ 11 (నినాదం):**



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ మరోమారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా గురువారం మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్య్ర కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భాజపా ఎంపీలకు ఇటీవల ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. ఆ పక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు.





# "ఎస్బీఐ హౌమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో" ప్రచారం ప్రారంభం



**హైదరాబాద్,(నినాదం):** "ఎస్బీఐ హౌమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో" పబ్లిసిటీ ప్రచారంలో భాగంగా, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్‌బీ జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యు-1 రవి కుమార్ వర్మబీ జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యు-2 సతీష్ కుమార్ కోఠిలోని స్థానిక ఎస్బీఐ ప్రధాన కార్యాలయం నుండి ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. సిజిఎం ఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ..హైదరాబాద్ సర్కిల్ ఇప్పటివరకు ఆరు ఇటువంటి ఎక్స్‌పోలను నిర్వహించిందని, ఈ పరంపరలో 7వ ఎడిషన్ "ఎస్బీఐ హౌమ్ లోన్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పో" ఈ నెల 19 నుండి 21 వరకు హైటెక్స్, హాల్ నం. 4, హైదరాబాద్‌లో జరగనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పురోగతిలో భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రైజింగ్ 2047 , వికసిత్ భారత్ 2047 దార్శనిక ఆశయాల క్రింద 2047 నాటికి ఆశించిన మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ వైపు స్థిరంగా పురోగమిస్తోందన్నారు. ఈ పరివర్తనలో తమ ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ ఒక వ్యూహాత్మక భాగస్వామిగా ఉండడం గర్వకారణమని ఎస్. రాధాకృష్ణన్ అన్నారు. ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ నివాస గృహాలు , గృహ సంబంధిత (ఆర్ఈహెచ్) వ్యాపారం తెలంగాణలో 2.10 లక్షల హౌమ్ లోన్ కస్టమర్ల బేస్‌తో 750 బిలియన్‌ను అధిగమించిందనీ, జూన్ 2027 నాటికి 1 ట్రిలియన్ లక్ష్యంతో నమ్మకంగా ముందుకు సాగుతోందని వివరించారు. హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ రియల్ ఎస్టేట్ , గృహ ఫైనాన్స్ వ్యవస్థలో తన పాత్రను బలోపేతం చేస్తోందన్నారు. తాము సరళీకృత, వేగవంతమైన రుణం మంజూరు చేసే వ్యవస్థలను ప్రవేశపెట్టామని, బిల్డర్లు , గృహ కొనుగోలుదారుల కోసం ఆకర్షణీయమైన రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ (ఆర్ఓఐ) నిర్మాణాలను అందిస్తున్నామని, బిల్డర్ల టై-అప్‌లు , కస్టమర్ల కోసం ఎండ్-టు-ఎండ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా డిజిటల్ ప్రాసెసింగ్‌ను అందిస్తున్నామని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం ద్వారా స్థిరమైన అందుబాటు ధరల్లో గృహ నిర్మాణానికి మద్దతు ఇస్తున్నామని ఆయన వివరించారు. కస్టమర్ల సౌలభ్యం కోసం, అలాగే బిల్డర్ సంస్థల సౌలభ్యం కోసం బిల్డర్ టై-అప్‌లు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమాలు గృహ కొను గోలుదారులకు అధికారం ఇవ్వడానికి, బిల్డర్ లకు మద్దతు ఇవ్వడానికి రాష్ట్రం దీర్ఘకాలిక ఆర్థిక ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఎస్బీఐ నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయని ఎస్. రాధాకృష్ణన్ చెప్పారు. ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కోసం హైదరాబాద్ ప్రపంచ కేంద్రంగా రూపాంతరం చెందడం రాష్ట్రవ్యాప్తంగా నివాస, వాణిజ్య, పారిశ్రామిక రియల్ ఎస్టేట్‌కు బలమైన స్థిరమైన డిమాండ్‌ను పెంచుతూనే ఉందన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకార చర్యలు**

ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), నాల్గవ నగరాన్ని కొత్త ఆర్థిక, ఆవిష్కరణ ప్రాంతంగా అభివృద్ధి చేయడం.. పరిసర మునిసిపాలిటీలను లిగ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లిలో విలీనం చేయడం వంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చర్యలు కనెక్టివిటీని మెరుగుపరుస్తున్నాయనీ, కొత్త అభివృద్ధి క్యాచ్‌మెంట్‌లను తెరవడానికి.. విలువలను గణనీయంగా పెంచడానికి దోహదపడుతున్నాయనీ తద్వారా అపూర్వమైన వృద్ధి కారిడార్లను అన్‌లాక చేస్తున్నాయన్నారు. తెలంగాణలో మంచి సంఖ్యలో స్థాపించబడిన పేరున్న బిల్డర్ సంస్థలు ఉన్నాయనీ, రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి చురుకైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. సుమారు 60 కంటే ఎక్కువ అటువంటి పేరున్న బిల్డర్ సంస్థలు ఈ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోలో పాల్గొంటున్నాయనీ. వాటిలో మై హౌమ్, వాసవి, అపర్ణ, అన్విత, కాండ్యూర్, రాజపుష్ప, గ్లెంట్రీ, శ్రీయాస్, ఎపిటోమ్, ఇరా, రాంకి, నమిశ్రీ, రాధే, త్రిదాస, జైన్ వంటివి ఉన్నాయన్నారు. ఈ ఎక్స్‌పో కోసం ప్రచార కార్యకలాపాలు ఇప్పటికే ఆకాశవాణి (ఏఐఆర్), దూరదర్శన్ (డీడీ) ఛానెల్‌లు, టీవీ9, ఎఫ్ఎం రేడియోలు, రెండు మెట్రో రైళ్లపై పూర్తి ర్యాపింగ్, అన్ని మెట్రో రైళ్ల లోపల ప్రకటనలు, హార్డింగ్‌లు, సోషల్ మీడియా ఫేస్‌బుక, ఇన్‌స్టాగ్రామ్, నగరవ్యాప్తంగా కవర్ చేసే ఇతర బహుళ మీడియా ఛానెల్‌లు, ప్రింట్, ఎలక్ట్రానిక మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాక నగర శాఖలు, ఏటీఎంలు, సీడీఎంలలో బ్యానర్ల ద్వారా పెద్ద ఎత్తున ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఈ మూడు రోజుల ఈవెంట్ల సమయంలో సుమారు 8,000 నుండి 10,000 మంది సందర్శకులు వస్తారని తాము ఆశిస్తున్నామని అన్నారు. బిల్డర్ల కోసం గణనీయమైన బుకింగ్‌లు , ఆ లీడ్‌లు తమ బ్యాంకుకు వ్యాపారంగా మారతాయని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. కస్టమర్లు, బిల్డర్లు బ్యాంక నుండి ఆఫర్లతో కూడా ప్రయోజనం పొందుతారని తెలిపారు.

# గెలిచినోడే మనోడు!

**ప్రచారం మాత్రం పార్టీ మద్దతుదారులకే..**

**పంచాయతీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల ఎత్తుగడ**



**కోదాడ/ అనంతగిరి(నినాదం):** పంచాయతీ ఎన్నికల్లో ఒకే పార్టీ నుంచి ఇద్దరు.. ముగ్గురు పోటీ పడుతున్నారు. వారి కి ఆ పార్టీ నేతలు సర్ది చెప్పలేక గెలిచినోడే మనోడు అనే పరిస్థితికి వచ్చేశారు. ప్రధానంగా అధికార పార్టీకి రెబల్స్ బెడద ఎక్కువగా ఉంది. సర్ది చెప్పినా వినకపోవడంతో పోటీ అనివార్యమైంది. గెలిచి రండంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రధానంగా అధికార పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులకు, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వలసొచ్చి ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులకు మధ్య లోకల్ వార్ నడుస్తోంది. నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగియడంతో ప్రచారం ఊపందుకుంది.

**లోకల్ వార్..**

జిల్లాలో మొదటి, రెండో, మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచార సరళిని పరిశీలిస్తే.. ఓటర్లు ఎవరికి మద్దతిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ రెండు వర్గాలు పోటీ చేస్తున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోలో చేరి పోటీ చేస్తున్న అభ్యర్థులు సైతం దీటుగానే తలపడుతున్నారు. ఇరువర్గాలు బలంగా ఉన్న గ్రామాల వైపు పార్టీ కీలక నేతలు చూసీచూడనట్టు గానే వదిలేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక చూద్దాంలే అన్నట్టుగా డబుల్ గేమ్ ఆడుతున్నారని తెలుస్తోంది. అయితే పలువురు అభ్యర్థులు పార్టీమద్దతు మాకంటే మాకే ఉందని ప్రచారం చేయడమే గాక.. ప్రచారం వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

**పార్టీ జెండాలతోనే ప్రచారం...**

పార్టీల రహితంగా జరిగే ఎన్నికలే అయినా.. అభ్య ర్థులు మాత్రం పార్టీల జెండాలతోనే వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. ప్రధాన పార్టీలన్నీ స్థానికంగా అవగాహనతోనే పోటీ చేస్తున్నాయి..

**మద్యం, డబ్బు పంపిణీ...**

ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా మద్యం, డబ్బు ఏరులై పారుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే మద్యం పంపిణీ జోరుగా సాగుతుండగా.. ఓటర్లకు పెద్ద గ్రామ పంచాయతీల్లో రూ. వెయ్యి నుంచి రూ. 2వేలతోపాటు క్వార్టర్, ఓ మోస్తరు పంచాయతీల్లో మందుతోపాటు రూ. 500, చిన్న గ్రామాల్లో మందు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**CHANGE OF NAME**

I, CHAKALI BHASKAR, S/o. Narsimlu.Ch R/o. 5-494, Road No. 14, Deepthi Sri Nagar, Miyapur, Hyderabad, T.G. My name was mentioned on SSC Certificate as **Bhaskar Ch.** My name was correctly mentioned in my Aadhar as **Chakali Bhaskar.** Both the names belongs to me and one and same person only.

**ప్రకటన**

ఈ నోటీసు ద్వారా తెలియజేయబడునది ఏమనగా, **కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీకి** సంబంధించి **శ్రీ జనార్ధనన్ కుమారన్ కందంపుల్లి గారి** పేరున ఉన్న, ఈక్విటీ షేర్లు ఒకొక్కటి రూ. 1/- చొప్పున ముఖ విలువ గలిగిన 1500 ఈక్విటీ షేర్ల యొక్క షేర్స్ సర్టిఫికెట్, డిస్టింక్టివ్ నంబర్స్ **13234227** నుండి **13235726** వరకు కలిగి మరియు సర్టిఫికేట్ నంబర్ 25444 గల షేర్ సర్టిఫికేట్ (ఫోలియో నంబర్ **CFL121729** పోగొట్టుకోవడం లేదా తప్పిపోవడం జరిగింది. కావున, దిగువ సంతకం చేసిన వ్యక్తి, సదరు షేర్లకుగాను డూప్లికేట్ సర్టిఫికేట్‌ను జారీ చేయమని కంపెనీకి దరఖాస్తు చేసుకున్నారు. ఈ షేర్లకు సంబంధించి ఎవరికైనా ఏమైనా క్లెయిమ్ (దావా) ఉన్నట్లయితే, వారు ఈ తేదీ నుండి ఒక నెల లోపు కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీస్: కోరమాండల్ హౌస్, 1-2-10, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ 500003 నందు అట్టి క్లెయిమ్‌ను దాఖలు చేయాలి. లేనిపక్షంలో, కంపెనీ డూప్లికేట్ సర్టిఫికేట్(లను) జారీ చేయడానికి ముందుకు వెళుతుంది.

**తేది: 12/12/2025**

**స్థలం: సికింద్రాబాద్, తెలంగాణ**

**షేర్‌హోల్డర్ పేరు:**

**జనార్ధనన్ కుమారన్ కందంపుల్లి**

# సైబర్ మోసాలకు "ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్"

**ప్రచారాన్ని ప్రారంభించిన ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్**

**హైదరాబాద్,(నినాదం):** స్టేట్ బ్యాంక ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) భాగస్వామ్యంతో, రెండు నెలల పాటు నిర్వహించే "ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్" సైబర్-అవగాహన ప్రచారాన్ని నేడు ప్రారంభించింది. ఈ ప్రచారం డిసెంబర్ 2 నుండి 2026 జనవరి 31 వరకు జరుగుతుంది. ఈ ప్రచారాన్ని గురువారం తెలంగాణలోని ఎస్బీఐ ఆరు పరిపాలనా కార్యాలయాలు 27 ప్రాంతీయ వ్యాపార కార్యాలయాల్లో లాంఛనంగా ప్రారంభించారు. సైబర్ వెరీసాలపై రాష్ట్రవ్యాప్తంగా యుద్ధాన్ని సూచిస్తూ శంఖం ఊదడం ద్వారా ఈ ప్రారంభోత్సవం జరిగింది. ప్రతి కస్టమర్‌కు అవగాహన కల్పించడం ద్వారా వారిని రక్షించాలనే తన లక్ష్యాన్ని ఎస్బీఐ పునరుద్ఘాటించింది. సైబర్ డిఫెండర్ కార్యక్రమం ఈ చొరవలో భాగంగా, ఎస్బీఐ సర్కిల్ వ్యాప్తంగా 355 మంది శిక్షణ పొందిన సైబర్ డిఫెండర్లను వెరీహరించి, సైబర్ డిఫెండర్ కార్యక్రమంను ఆవిష్కరించింది. ఈ డిఫెండర్‌లు రోజుకు రెండుసార్లు శాఖలలో కస్టమర్‌లతో సంభాషిస్తారు మరియు సురక్షిత డిజిటల్ పద్ధతులను పెంపొందించడానికి పాఠశాలలు, కళాశాలలు, నివాస సంక్షేమ సంఘాలు (ఆర్డబ్ల్యుఏలు) మరియు కమ్యూనిటీలలో కూడా అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మునుపటి అవగాహనా కార్యక్రమాలు తెలంగాణలో సైబర్-అవగాహన కల్పించడంలో ఎస్బీఐ అగ్రగామిగా ఉంది, ఇది ఇప్పటికే లక్షలాది మంది పౌరులను ఎస్ఎంఎస్/ఈ-మెయిల్ హెచ్చరికలు, పార్క్ కార్యకలాపాలు, మొబైల్ అవగాహన వ్యాన్‌లు, నుక్కడ్ నాటకాలు, కళాశాల కార్యక్రమాలు, టౌన్ హాల్ సమావేశాల ద్వారా చేరుకుంది. ఈ ఏడాది మాత్రమే 1,000 మందికి పైగా ఎస్బీఐ సిబ్బంది భారీ అవగాహన డ్రైవ్‌లలో పాల్గొన్నారు. ఈ ప్రయత్నాలు ఇప్పటికే శాఖలలో అనేక డిజిటల్ అరెస్ట్ వెరీసాల ప్రయత్నాలను నివారించడంలో సహాయపడ్డాయి. ప్రతిజ్ఞజి ఎస్బీఐ తన "ప్రతి ఒక్కరూ రోజుకు ఐదుగురిని చేరుకుని, ఐదుగురికి నేర్పండి" (ప్రతి ఒకరు ఐదుగురిని చేరుకోండి , రోజుకు ఐదుగురికి నేర్పండి) అనే ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ, ప్రతి కస్టమర్ సిబ్బందిని సైబర్ అంబాసిడర్గా మారడానికి ప్రోత్సహిస్తోంది. ఎస్బీఐ తెలంగాణ సర్కిల్ ప్రజలకు జ్ఞానంతో శక్తినిచ్చి, ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్ను నిర్ధారించడానికి కట్టుబడి ఉందన్నారు.

# మహేశ్వరం మండలం కాంగ్రెస్ సునామీ! గెలుపు మాదే

**మహేశ్వరం మండలంలో టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారి అఖండ ప్రచారం**



**మహేశ్వరం, డిసెంబర్11 (నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వ రం మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతు లభించింది. మహేశ్వరం గ్రామం, సిరిగిరి పురం ,కేసీ తండాలి మరియు లినాగులదోని (ఎన్డీ) తండా పలు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ అభ్యర్థుల: విజయాన్ని లక్ష్యంగా చేసుకుని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ఒ% టీపీసీసీ మెంబర్ లిదేప భాస్కర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. అందుకే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు. మహేశ్వరం మండలంలో అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుని, కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామనే ధీమా నాకు ఉంది. ఈ విజయం ఖాయం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధికి పటిష్టమైన బాటలు పడతాయి. కేవలం కాంగ్రెస్ పాలనలోనే తండాలు, గూడెలు ప్రగతి సాధిస్తాయి అని అన్నారు. గ్రామ అభివృద్ధికి చిరునామాగా మారబోయే కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మీ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అని కోరారు. గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజనలో మార్పులు చెయ్యండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం) :** జి హెచ్ ఎమ్ సీ డివిజన్ విభజన గంధరగోళంగా ఉందని ఒకే బస్తి లోని కొన్ని గల్లీలు ఒక డివిజన్‌కు, మరికొన్ని గల్లీలు ఇతర డివిజన్లకు కేటాయించారని, ఒకే ఇంటి నెంబర్ కు వచ్చే క్రమ సంఖ్యలు కూడా ఒక్కొక్క డివిజన్ కి కేటాయించారని సిపిఐ నేతలు గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేశారు. చిరునామాలోని పిన్ కోడ్ ఒక్కటే ఉన్నప్పటికీ ఇతర పిన్ కోడ్ లు ఉన్న డివిజన్లకు కేటాయించారని దీనివల్ల ఓటర్లకు గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని వినతి పత్రంలో సూచించారు. పునర్విభజన సందర్భంగా జరిగిన లోటుపాట్లను సరిదిద్ది ఒకే బస్తీలో ఉన్న అన్ని గల్లీలను ఒకే డివిజన్లో కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ కు వివరించారు. ఈ అంశం పైన జిహెచ్ఎంసి ప్రధాన కమిషనర్ ను కలిసి అభిప్రాయాలను చెప్పి గతంలో జగద్గిరిగుట్టలో ఉన్న మక్దుమ్ నగర్ లోని అన్ని బస్తీలను కలిసి ఉండేలా చూసి డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. గాజులరామారం డివిజన్ కి దూరంగా ఉన్న మిథిలా నగర్ ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి, సీనియర్ నాయకులు సుంకిరెడ్డి, వంశీ లు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

**జిల్లా ఎస్పీ నితిక పంత్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం) :** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల లెక్కింపు, ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ నితికాపంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ లెక్కింపు కేంద్రాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు మరియు ఎలాంటి అసాం ఘిక చర్యలు చోటుచేసుకోకుండా చూసేందుకు మొత్తం 750 మ ది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు, క్యూ.ఆర్.టి టీంలు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రజలకు, అభ్యర్థులకు, గెలిచిన వారిని ఉద్దేశించి ఎస్పి ముఖ్య సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదన్నారు. ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ప్రజలు శాంతి, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, ఫలితాలను పరస్పర గౌరవంతో స్వీకరించాలని ఎస్పీ నితిక పంత్ సూచించారు.

# పలు ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన అయేషా మస్రాత్ ఖాన



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్11 (నినాదం):** జిల్లాలో గురువారం జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా, పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెంబి మండలంలోని ధూమధారి, గుమ్మెణ గ్రామాల్లో, ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి, తర్లపాడ్, గోసంపల్లి, దిలావర్ పూర్ గ్రామాలతో పాటుగా, మమడ మండలంలోని దిమ్మదుర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలకులు తనిఖీ చేశారు. ఎన్నికల సరళిని పరిశీలించి, పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.

# ప్రజా ప్రభుత్వంపై ప్రజలు ప్రేమను కురిపించారు

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టారు**

**గ్రామాల అభివృద్ధి మీద కొత్త పాలకవర్గం దృష్టి పెట్టాలి,సుడా తరపున అభివృద్ధి పనులు చేపడుతా..అభివృద్ధికి సహకరిస్తా**

**సుడా ఛైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..**



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం) :** రెండేళ్ల రేవంత్ రెడ్డి సర్కారుపై గ్రామీణ ప్రజలు ప్రేమ కురిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.. కొత్త పాలకవర్గం గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో కొత్తగా గెలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కొత్త పాలకవర్గాల అభిప్రాయాల మేరకు సుడా తరపున అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీలు, గ్రీనరీ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలోనే వివిధ గ్రామాల్లో పర్యటించి కొత్త పాలకవర్గం ఇచ్చే ప్రతిపాదనలు స్వీకరించి నిధులు కేటాయిస్తామని తెలిపారు.. మంత్రుల సహకారంతో పాటు, సుడా నిధులతో కొత్తపల్లి, కరీంనగర్ మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# తొలివిడత పంచాయతీల్లో హస్తం హవా

**చతికలపడ్డ బిజెపి, బిఆర్ఎస్ దూసుకుపోతున్న కాంగ్రెస్**

**ఏకగ్రీవాలైన గ్రామాలకు అత్యధిక నిధులు: కెఎల్ఆర్**

**(కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ ఇన్ఛార్జి)**



**మహేశ్వరం, డిసెంబర్ 11 ( నినాదం) :** గ్రామ పంచాయతీ తొలివిడత 4,236 సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక ఊర్లల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించటం... సీఎం రేవంత్ రెడ్డి గారి పాలనకు నిదర్శనమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏకగ్రీవం అయిన 400 పంచాయతీల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచటం గ్రామీణ ప్రజల చైతన్యానికి నిదర్శనమని కెఎల్ఆర్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు... సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలోనూ 5 పంచాయతీలు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థులను చేయటం సంతోషమన్నారు. భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతు ఖాయం కెఎల్ఆర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అప్రహతీత విజయం సాధిస్తున్న కాంగ్రెస్ సర్పంచులు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల తీర్పుతో భవిష్యత్ లో బీజేపీ, బీఆర్ఎస్ కనుమరుగు కావటం ఖాయమని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ తరుపున నిలబడిన అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని కిచ్చెన్న ధీమా వ్యక్తం చేశారు.





నేను మీ జవహర్‌లాల్ నాయక్ అప్యాయత, కల్మషం లేని హృదయం, అంచనాలకు మించిన సేవాభావయి ఇవే నా జీవిత విలువలు. ఎవరినీ అన్యాయం చేయకుండా, నిజాయితీనే నమ్ముకుని, అంచెలంచెలుగా ఎదిగి, ప్రజల నమ్మకాన్ని పొందిన వ్యక్తిని. నా గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలు, ఆశలు ఇవన్నీ అర్థం చేసుకుని పనిచేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నాను. గ్రామం అభివృద్ధి చెందాలి, ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడాలి, ప్రతి ఒక్కరికీ అవసరమైన సౌకర్యాలు అందాలిఇదే నా దృష్టి. ఈ దృష్టి, ఈ సేవాభావంతోనే గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. కత్తెర గుర్తుకు మీ విలువైన ఓటును అందించి, ప్రజలు కోరుకున్న అభివృద్ధి దిశగా మన గ్రామం ముందుకు సాగేందుకు తోడ్పడండి..

**మహేశ్వరం డిసెంబర్ 11 (నినాదం)**

## విశాల్ ఎర్లీ ఇంటర్వెన్షన్ థెరపీ సెంటర్‌ను ప్రారంభించిన సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11 (నినాదం) :** నగరంలోని ఖలీల్ వాడిలో డాక్టర్ విశాల్ ఆకుల ఏర్పాటు చేసిన పిల్లల మనోవికాస నూతన భవన ప్రారంభోత్సవాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలలో టెక్నాలజీ యుగంలో అనేక రకాలుగా బుద్ధి మాంద్యం, ఆలోచనా సరళి నడుచుకునే విధానంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి వారి కోరకై ప్రముఖ పట్టణాలలో ఏర్పాటు చేసేటువంటి ఈ మనోవికాస కేంద్రాన్ని ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం డా.విశాల్ ఆకుల మాట్లాడుతూ ఎర్లీ ఇంటర్వెన్షన్ థెరపీ సెంటర్‌ను ఏర్పాటు చేసిన స్పెషల్ ఎడ్యుకేషన్, రిమీడియల్ థెరపీ, బిహేవియర్ థెరపీ, స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, అసెస్మెంట్ వంటి కీలక సేవలను అందించనుమన్నారు. ఈ సెంటర్ ద్వారా పిల్లలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడానికి ప్రొఫెషనల్, పరిశోధన-ఆధారిత థెరపీలను అందించడం లక్ష్యమన్నారు. సీపీకి ఆసుపత్రి తరపున డా.విశాల్ మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆస్పత్రిలోని వివిధ విభాగాలను డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ టి జీవన్ రావు, డాక్టర్ వై శ్రీధర్ రాజు, డాక్టర్ వి జార్జి రెడ్డి, డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డాక్టర్ హరీష్ స్వామి, డాక్టర్ రమేనేశ్వర్,డా. కప్పల రాజేష్, అడ్వకేట్ ఆర్ జగదీశ్వరరావు, ఎం సిద్దయ్య, డాక్టర్ కే రాజేష్, డాక్టర్ పి . బి. కృష్ణమూర్తి, డాక్టర్ కౌలయ్య, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ విజయానంద్ తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ వైద్యులు, ఇతరాత్ర సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై డాక్టర్ విశాల్ ఆకులకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డా.విశాల్ సతీమణి డాక్టర్ నాగ పద్మ, వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రి సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ నిర్మూళనకు హెచ్.పి.వి వ్యాక్సిన్ కీలకం

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### హెచ్.పి.వి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్11(నినాదం):** హెచ్.పి.వి వ్యాక్సిన్ పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన ఏర్పరచడం అ త్యంత అవసరమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురు వారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాల యం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి వ్యాక్సి నేషన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రజా రోగ్య పరిరక్షణలో హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రముఖ పాత్ర పోషిస్తుం దని ఆయన పేర్కొన్నారు.14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను ముందుగానే నివారించడానికి హెచ్.పి.వి వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైన మార్గం.చికిత్స వ్యయ భారాన్ని, మర ణాలను తగ్గించడంలో ఇది కీలకమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ చరిత్ర, దాని విజ్ఞానపరమైన ప్రగతి గురించి తెలుసుకోవాలనుకునేవారు ఆంకాలజిసక్టో సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్' పుస్తకా న్ని చదవాలని సూచించారు.హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రభావాన్ని, ప్ర యోజనాలను గ్రామస్థాయిలో ప్రజ లకు అర్ధమయ్యేలా వివరిస్తూ లైన్ డిపార్ట్‌మెంట్‌లు కలిసి పనిచేయా లన్నారు. కొత్త వ్యాక్సిన్ వస్తే కొంత మంది ప్రజల్లో భయాలు, అపోహ లు సహజమని, వాటిని తొలగించే బాధ్యత అధికారులదేనని అన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్‌ను అన్ని జిల్లాలకు పంపనున్నట్లు తెలిపారు.జిల్లాలో ముని సిపాలిటీ, గ్రామ పంచాయతీ, రెవెన్యూ, ఐసీడీఎస్, మెడికల్ విభాగాల నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలుప్రారంభమవుతాయని చెప్పారు. మీడియా, ఇన్ఫ్లు యెన్స్ వ్యక్తుల సహకారంతో ప్రజ లకు నిజమైన సమాచారం చేరే టట్లు చర్యలు తీసుకుంటామ న్నారు. హెచ్.పి.వి వ్యాక్సిన్ అవగాహనలో రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా ఖమ్మం నిలవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి. రామారావు మాట్లాడుతూ...నేటి నుండి హెచ్.పి.వి ఓరియెంటేషన్ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలియజేశారు. శరీరం సహజంగా ఇమ్యూనిటీ ఏర్పరుచుకుంటే కూడా వ్యాక్సిన్, పరిశుభ్రత అనేవి మహత్తర రక్షణ కవచాలని పేర్కొ న్నారు. నోరు, గొంతు క్యాన్సర్‌లను కూడా నిరోధించడంలో వ్యాక్సిన్ సహకరిస్తుందని అన్నారు.కార్య క్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణు మాధవరావు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెం డెంట్ డా.ఎం. నరేందర్, గైనకాలజీ హెచ్ఓడీ డా. కృపా ఉషశ్రీ, డా. ప్ర దీప్ బాబు, డా. అరుణాదేవి, డా. ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ .హెచ్.ఓ కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, రఘు రామ్, పిహెచ్‌సి వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

### అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు

### కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 11 (నినాదం):** తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని పేర్కొన్నారు.ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారందరికీ క్యూలైన్‌లో ని లబడి ఓటు వేసే అవకాశం కల్పిం చారని ఆయన వివరించారు.పో లింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా పోలీసులు ప టి ష్టమైన బందోబస్తుతో పర్యవేక్షించారని కమిషనర్ అన్నారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో గొడవలు జరుగకుం డా ముందస్తు చర్యలు తీసుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ మంది గుమి కూడకుండా పోలీసు విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంది.జిల్లా లో ప్రశాంత వాతావరణం కొనసా గేందుకు సమస్య సృష్టించే అవకా శమున్న వ్యక్తులను ముందుగానే గుర్తించి 6 వేల మందికి పైగా బైం డోవర్ చేసినట్లు కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠినచర్యలు





### నాగర్ కర్నూల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 11 (నినాదం):** స్కానింగ్ పరీక్షలు నిర్వహించి లింగ నిర్ధారణ చేసిన వైద్యులు యజమాన్యం పై కఠిన చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కె రవికుమార్ హెచ్చరించారు. అచ్చంపేట పట్టణంలో గురువారం శ్వేత స్కానింగ్ సెంటర్, ఎం ఎం ఆర్ హాస్పిటల్, శ్రీ సాయి హాస్పిటల్, మైత్రి హాస్పిటల్, శ్రీ చరిత్ర సాయి హాస్పిటల్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో స్కానింగ్ చేసిన గర్భిణీ స్త్రీల వివరాలను, నిర్వహిస్తున్న రికార్డులను మరియు నివేదికలను పరిశీలించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం బోర్డులను తప్పక హాస్పిటల్ బయట , లోపల ప్రదర్శించాలన్నారు గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కలిగించాలని కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ లో పరీక్షించిన గర్భవతుల నివేదికలను మరియు రికార్డులను క్రాస్ చెక్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే 8500879884 నెంబర్ కు ఫోన్ చేయాలని, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి జి. రాజగోపాలాచారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ డిపిఎంవో మధుమోహన్, అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతు

### టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు



**పాలేరు, డిసెంబర్ 11 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి మద్దతు ఇస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు తెలిపారు.మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మేజర్ పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు.స్థానిక ఆడబిడ్డగా సమస్యల పై అవగాహన కలిగిన,విద్యావంతురాలకు అవకాశం ఇవ్వాలని సూచించారు.కాంగ్రెస్ అభ్యర్థుల,గెలుపు కోసం టీజేఎస్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్లలో పంచాయతీలను పట్టించుకోని బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.స్థానిక ఎన్నికలలో ప్రజలు గెలుపు కోసం టీజేఎస్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పదేళ్లలో పంచాయతీలను పట్టించుకోని బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు తీగ రాముడు,మందడి వెంకటరెడ్డి,జీ.నాగమణి, బెల్లంకొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, యం.వెంకన్న, బొందయ్య. కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను సందర్శించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11 (నినాదం) :** మొదటి విడుత ఎన్నికల నేపథ్యంలో బోధన్ డివిజన్ పరిధిలోని కందకుర్తి, భవానిపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పోలింగ్ బూత్ లలో బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ సరళి, భద్రత ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సాయిచైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు శాంతి యూత వాతావరణం లో తమ ఓటు హక్కు ను సద్వినియోగం పర్చుకోవాలని సూచించారు. సీపీ వెంట బోధన్ ఏసిపి శ్రీనివాస్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, సంబంధిత అధికారులున్నారు.

## ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తా..

- ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థి దండా రంగయ్య
- ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న రాజేశ్వరపురం ప్రజలు



**పాలేరు, డిసెంబర్ 11 (నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే,ప్రజలకి సేవ చేస్తూ,గ్రామాన్ని రాజేశ్వరపురం అభివృద్ధిలో అగ్రగా మిగా నిలిపేందుకు కృషి చేస్తానని రాజేశ్వరపురం సర్పంచ్ అభ్యర్థి దండా రంగయ్య తెలిపారు. నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెళు న్నారు. కార్యకర్తలు,మద్దతుదారులతో కలిసి గురువారం గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గెలిచిన వెంటనే అభివృద్ధిని ముందుకు తీసుకుపోతానని కత్తెర గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తనకి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు.తనను గెలిపిస్తే ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ప్రజలందరికీ పారదర్శకంగా అందజేస్తానని గ్రామంలో ప్రజలు ఆశీస్సులతో తన గెలుపు నల్లేరు పై నడకేనని రంగయ్య ధీమా వ్యక్తం చేశారు.. ఈ ప్రచారంలో భారీగా ప్రజలు వార్డు అభ్యర్థులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

### చింతకాని, కొణిజర్ల, వైరా, రఘునాథపాలెం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాల తనిఖీ



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం):** గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా గురు వారం సాధారణ ఎన్నికల పరిశీల కులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు ఖమ్మం జిల్లా పరిధిలోని ప లు మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించా రు.చింతకాని మండలంలోని పంది ళ్లపల్లి, జగన్నాథపురం, చింతకాని గ్రామాలు, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాథ పాలెం మండ లంలోని వి. వెంకటాయపాలెం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల సన్నాహా లు, పోలింగ్ ప్రగతి, ఓటర్ల రద్దీ పరిస్థితులను పరిశీలించారు.ఎన్నికల స్టాఫ్ విధుల నిర్వర్తనం, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు, ఏర్పాటు చేసిన సౌకర్యాలపై వివరాలు సేకరించిన ఆయన, పోలింగ్ శాతం, ఓటర్ల స్పందనపై అధికారులు అందించిన సమాచారం తెలు సుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామారావు మాట్లాడుతూ...,జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రశాంత వాతావ రణంలో జఅరుగుతోందని ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం సంతోషకరం అన్నారు.ఎన్నికల నిబంధనలకు కట్టు బడి పోలింగ్ కంద్రాలలో అన్ని ఏర్పాట్లు సక్రమం గా అమలవుతున్నాయని తెలిపారు.పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశా రు.వార్డు సభ్యులు, సర్పంచ్ స్థా నాల కౌంటింగ్ పూర్తయ్యిన తర్వా త ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వ హించడానికి కూడా ఏర్పాట్లు చేసి నట్లు వివరించారు.ఈ పర్యటనలో మండల తహాశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్యకర సమాజమే అసలైన శ్రేయస్సు !

### (12 డిసెంబర్ "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం" సందర్భంగా)

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదనకు ఒక గౌరవప్రదమైన జీవనోపాధి లాంటి అంశాలపై వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనిస్తున్నాం. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగిపోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరుపేదలుగా మారిపోతున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. నేడు ఉచిత పథకాలకు బదులుగా ఉచిత విద్య, వైద్యం కల్పించాలని పౌరులు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. అలాంటి వసతులు కల్పించిన ప్రభుత్వాలు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి.

**ప్రజారోగ్యం ప్రభుత్వ కనీస బాధ్యత..**

వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ ప్రధాన విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్ రోజున "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2025 ఇతివృత్తంగా "భరించలేని వైద్య ఖర్చులతో పెరుగుతున్న అనారోగ్య విసుగు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం లాంటి సదుపాయాలను ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా నిలపాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి.

**సార్వత్రిక ఆరోగ్య భద్రత సవాళ్ళు, అధిగమించే మార్గాలు..**

సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక పోకడలు లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసరమైన సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటు వ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సుసంపన్నం అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.

- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# తెలుగు సినిమా విలక్షణ నటుడు నూతన్ ప్రసాద్

### (డిసెంబర్ 12 నూతన్ ప్రసాద్ జయంతి సందర్భంగా..)



నూతన్ ప్రసాద్ అనే పేరు తెలుగులో నటనకు నిలువుటద్దంగా, ప్రతిభకు ప్రతీకగా స్ఫూర్తినిచ్చే పేరు. తెలుగు సినీ రంగంలో అనేక మంది ప్రతిభావంతుల మధ్య తనదైన ముద్ర వేసుకున్న నూతన్ ప్రసాద్, 'నూటొక్క జిల్లాల అందగాడు'గా ప్రసిద్ధి చెందారు. హాస్యనటుడిగా, ప్రతినాయకుడిగా తన నటన ద్వారా ప్రేక్షకులను అలరించిన ఈ ప్రతిభా వంతుడు, 1970-80 దశాబ్దాలలో తెలుగు సినీ ప్రపంచంలో వెలుగొందారు. 1945 డిసెంబర్ 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో తడినాథ వరప్రసాద్ గా జన్మించారు. చిన్నతనం నుంచే నాటకాలపై ఆసక్తి చూపిన నూతన్ ప్రసాద్, తన కళాజీవితాన్ని రంగస్థల నాటకాలతో ప్రారంభించారు. ఈ నాటకాల ద్వారా ఆయనకు మంచి అనుభవం రాగా, అది సినిమాల్లోకి అడుగుపెట్టడానికి దారితీసింది.

**సినిమా రంగ ప్రవేశం**

1973 లో ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశారు. ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాల రావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది. నూతన్ ప్రసాద్ 1981లో వచ్చిన రాధాకళ్యాణం సినిమాలో ప్రతినాయకుడిగా చేసిన పాత్ర తెలుగువారికి చిరస్మరణీయమైంది. ఆ పాత్రలో ఆయన డైలాగ్ డెలివరీ, నటనా నైపుణ్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**విభిన్న నటన**

నూతన్ ప్రసాద్ ప్రతినాయక పాత్రలతో పాటు హాస్య పాత్రల్లో కూడా తన ప్రతిభను చాటుకున్నారు. ఆయనకు ప్రత్యేకమైన శైలి, సంభాషణల ఉచ్ఛారణలో అనుసరించిన భిన్నత, ప్రేక్షకుల గుండెల్లో ఆయనను చిరస్థాయిగా నిలిపాయి.

ప్రత్యేకంగా ఆయన "నేను నూటికి నూరుపాళ్లూ నిజం చెబుతాను" వంటి డైలాగ్‌లు తెలుగు ప్రేక్షకుల నోట వెంటాడేలా చేశాయి. భాను ప్రకాష్ స్థాపించిన 'కళారాధన' సంస్థ తరపున ప్రదర్శించిన 'వలయం', ' గాలివాన', 'కెరటాలు' వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యారు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించారు.

**సినిమా రంగంలో విశేషాలు**

నూతన్ ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించి ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు. ఆయన ప్రతిభకు మించిపోయే పాత్రలు:

ప్రతినాయక పాత్రలలో.. రాధాకళ్యాణం, రాక్షసుడు, చక్రవర్తి హాస్య పాత్రలలో..రెండిళ్లు , మైకేల్ మదన కామరాజు, ఆహా నా పెళ్లంట,

సహజ నటన: ఆయన నటనలో సహజత్వం, పాత్రలకు జీవం పోశిన విధానం, హాస్యానికి సంబంధించిన టైమింగ్ అద్భుతంగా ఉండేవి.

**ఆపద సమయంలో జీవన పోరాటం**

1989లో ఒక కారు ప్రమాదంలో నూతన్ ప్రసాద్ వెన్నెముకకు తీవ్ర గాయమైంది. ఇది ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఈ గాయానికి గాను ఆయన తన జీవితంలో ఇక నడవలేక పోయారు. అయినప్పటికీ ఆయన జీవన పోరాటానికి నిదర్శనంగా చక్రాల కుర్చీపై నుంచే సినిమా రంగానికి తన సేవలను కొనసాగించారు.

**వ్యక్తిగత జీవితం**

నూతన్ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అభిమాని. ఆయన అనేక సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొన్నారు. రవీంద్ర భారతికి ఇన్‌చార్జ్‌గా పని చేసిన సందర్భంలో ఆయన కళాకారుల కోసం అనేక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించారు.

**మరణం**

2011 మార్చి 30న నూతన్ ప్రసాద్ అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ ఓ గొప్ప నటుడిని కోల్పోయింది. ఆయన సినిమా ద్వారా మనకు అందించిన అనేక అద్భుతమైన పాత్రలు, డైలాగ్‌లు, నటన ఎప్పటికీ తెలుగు సినీ ప్రియుల మనసుల్లో నిలిచిపోతాయి. నూతన్ ప్రసాద్ నటనలో ఉన్న ప్రత్యేకత, వైవిధ్యమైన శైలి ఆయనను ఒక చిరస్మరణీయ నటుడిగా నిలిపాయి. హాస్యం, ప్రతినాయకత్వం, సహజత్వం అన్నింటినీ కలిపి తెలుగు సినిమా రంగానికి అందించిన ఈ విలక్షణ నటుడు చిరకాలం గుర్తిండి పోతారు.



# పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ

**రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు**

**అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం**


**గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి**

**44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చ**

**క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు**

**3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ**

**కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



**అమరావతి, డిసెంబర్11(నినాదం):** పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు.చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రొడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్ల ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ఌష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసులో టిడిపి నేత అరెస్ట్



**రాయచోటి, డిసెంబర్11(నినాదం):** అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తయారీ కేసులో టిడిపి నేత జయచంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆయన్ను బెంగళూరులో ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో తంబలపల్లి కోర్టుకు తీసుకు వస్తున్నారు. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 31 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. జయచంద్రారెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య 32కి చేరింది.

## గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్

**మాచర్ల కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి సోదరులు**



**పల్నాడు, డిసెంబర్11(నినాదం):** వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లోంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.

## అనంతపురం జిల్లాలో దారుణం

**నలుగురు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం**

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు, పరిస్థితి విషమం**




**అనంతపురం, డిసెంబర్11 (నినాదం):** అనంతపురం జిల్లాలో దారుణం జరిగింది. కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## మీరు చేయాల్సిన పనులు నాకే చెబితే ఎలా?

**మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య**

**కేబినేట్‌కు మంత్రుల ఆలస్యంపై ఆగ్రహం**



**అమరావతి, డిసెంబర్11(నినాదం):** ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్దిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

## నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు

**15 నుంచి జనవరి 11 వరకు అమలు**

**చెన్నై, డిసెంబర్11(నినాదం):** చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేదీ వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ, మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేదీ వరకు నరసాపురంలో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

## గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

**కెనడియన్ పెట్టుబడులపై చర్చ**



**అమరావతి, డిసెంబర్11(నినాదం):** కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడి దారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేథస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డి హైదర్ పేర్కొన్నారు.

## భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

**దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు**



**విజయవాడ, డిసెంబర్11(నినాదం):** విజయ వాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగనున్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్టం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న సీఎం చంద్రబాబు

**ఓర్వలేకనే వైసిపి నేతల విమర్శలు : ఎమ్మెల్యే యార్లగడ్డ**



**అమరావతి, డిసెంబర్11(నినాదం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత అమెరికా పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక్క రోజు మాత్రమే చేసి మిగతా రోజుల్లో పరిశ్రమల కోసమే కృషి చేశారని చెప్పుకొచ్చారు. లోకేష్ ఇటీవల మూడు రోజుల్లోనే గూగుల్, అడోబ్, ఇన్‌టెల్, ఓపెన్ ఏఐ సహా దాదాపు 18 ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలతో సమావేశమై పెట్టుబడుల కోసం రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. అంతర్జాతీయ కంపెనీల యజమానులతో లోకేష్ సమావేశం కావడం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కేవలం ఈర్ష్యతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చి ఆ నగరాన్ని నేడు 2 లక్షల 90 వేల కోట్ల ఐటీ ఎగుమతులు చేసేలా చేసింది చంద్రబాబు నాయుడు కాదా అని ప్రశ్నించారు. ఆయనే స్ఫూర్తితో లోకేష్ బాబు గూగుల్‌ను వైజాగ్‌కు తీసుకొచ్చి ఆ నగరాన్ని పెట్టుబడుల స్వర్గధామం చేయబోతున్నారని అన్నారు. వైసీపీ మంత్రులు తమ హయాంలో ఎన్నిసార్లు రివ్యూ మీటింగ్‌లు పెట్టారో గణాంకాలతో చర్చకు రావాలని సవాల్ చేశారు. లోకేష్ బాబు తన వ్యక్తిగత పర్యటనలకు సొంత నిధులు వాడుతున్నారు తప్ప, ప్రభుత్వ డబ్బు వాడుకోవడం లేదని తెలిపారు. లోకేష్ ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని ఛాలెంజ్ చేశారు. ఓటమి తర్వాత కౌంటింగ్ సెంటర్ నుంచి వెళ్లిపోయి ఏడాది పాటు గుడివాడ మొహం చూడకుండా దాక్కున్న నాయకుడు ప్రజాతీర్పును గౌరవించలేదంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యలు చేశారు.

## టిటిడి ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

**320 గ్రాముల బంగారం, రూ.10 లక్షల నగదు దోపిడీ**

**సిసి పుటేజ్ ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు**

**తిరుపతి, డిసెంబర్ 11 (నినాదం) :** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఉద్యోగి ఇంటిలో భారీ చోరీ జరిగింది. దాదాపు 320 గ్రాముల బంగారంతోపాటు రూ.10 లక్షల నగదును దొంగలు అపహరించారు. దీంతో బాధితుడు తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఐ చిన్న గోవిందు వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. తిరుమల గ్రామీణ ప్రాంతం పెరుమూలపల్లి పంచాయతీ పరిధిలో మురళీ మోహన్ నివాసిస్తున్నారు. ఆయన తిరుచానూరు టీటీడీ కార్యాలయంలో దఫేదారుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన కుమార్తెకు వివాహం నిశ్చయమైంది. వివాహ ఏర్పాట్ల కోసం బుధవారం మురళీ మోహన్ భార్య, కుమార్తె బెంగుళూరు వెళ్లారు. ఇంటికి తాళం వేసి మురళి మోహన్ తిరుచానూరులోని టీటీడీ కార్యాలయానికి వెళ్లారు. గురువారం ఉదయం మురళీ మోహన్ భార్య, కుమార్తె ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తలుపు తాళం పగిలి ఉండడంతోపాటు.. తలుపులు సైతం తీసి ఉన్నాయి. దాంతో మురళి మోహన్‌కు అతడి భార్య, కుమార్తె సమాచారం అందించారు. ఆయన వెంటనే తిరుపతి గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మురళి మోహన్ నివాస పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఫైబర్ నెట్ కేసులో.. ప్రొటెస్ట్ పిటిషన్ తిరస్కరణ

**అమరావతి, డిసెంబర్ 11 (నినాదం) :** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా దాఖలైన గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్ ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపింది ఏసీబీ న్యాయస్థానం. ఇప్పటికే నెట్ కేసును సీఐడీ క్లోజ్ చేసిందని పేర్కొంటూ.. ప్రొటెస్ట్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది.

## నామినేటెడ్ పదవులు..

**మంత్రి కందుల దుర్గేష్ కీలకవ్యాఖ్యలు**



**విజయవాడ, డిసెంబర్ 11 (నినాదం) :** విజయవాడ భవానీపురంలోని హరిత బెర్మ్ పార్క్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న త్రివిక్రమరావు (విక్రమ్ పూల)తో ప్రమాణ స్వీకారం చేయించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు భాష గొప్పతనం, కళా-సాంస్కృతిక వైభవం ప్రపంచానికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. ఈ దిశగా విక్రమ్ పూల వంటి విలువలతో కూడిన రచయిత, పాత్రికేయుడు అధికార భాషా సంఘానికి అధ్యక్షుడిగా రావడం ఎంతో ఆనందకరమని హర్షం వ్యక్త చేశారు. సంబంధిత రంగానికి చెందిన ప్రతిభావంతులకే నామినేటెడ్ పదవులు అప్పగించే మంచి పద్ధతిని పాటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అధికార భాషా సంఘం భవిష్యత్ కార్యక్రమాలు రాష్ట్రంలో తెలుగు భాష అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని విశ్వసిస్తున్నానని చెప్పారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే బోధించాలనే కూటమి ప్రభుత్వ విధానం విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది. రాబోయే రోజుల్లో భాషా-సాంస్కృతిక విధానాలను మరింత బలోపేతం చేస్తూ తెలుగు ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు.



# ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధి లేని చర్చ!

ఎడిటోరియల్

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్నవారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు.

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించి ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలిసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి. ఇవన్నీ సాధ్యమైతేనే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడగలదు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి

## డిసెంబర్ 12 గొల్లపూడి మారుతీరావు వర్ధంతి

గొల్లపూడి మారుతీరావు పరిచయం అక్కరేలేని పేరు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయనలో ఉన్న ప్రతిభ అనన్య సామాన్యం. సంపాదకుడు, వ్యాఖ్యాత, పాత్రికేయుడు, సినిమా మాటల రచయితగాను నటుడిగానూ సుపరిచితుడు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన కృషి సాటి రానిది. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశాడు. రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరు గా, 'ఆంధ్రప్రభ' (దినపత్రిక) ఉపసంపాదకుడిగా పని చేశాడు. సినిమా రంగంలో ఆయన మొట్ట మొదటి రచన 'డాక్టర్ చక్రవర్తి'కి ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మరో మూడు నందులు అందుకున్నాడు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకాలు విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి.

గొల్లపూడి మారుతీ రావు 1939 ఏప్రిల్ 14న విజయనగరంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో అన్నపూర్ణ, సుబ్బారావులకు జన్మించాడు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోఆయన విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్‌సీ (ఆనర్స్) చేశాడు.

మారుతీరావు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 1960 జనవరి 13వ తేదీ చిత్తూరులో పత్రిక మరో ఎడిషన్ ప్రారంభించినపుడు, సంపాదక వర్గంలో పనిచేశాడు. తరువాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారాడు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశాడు. పదోన్నతి పొంది, సంబల్‌పూర్ వెళ్లాడు. తరువాత చెన్నై, కడప కేంద్రాలలో కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1981లో ఆకాశవాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందాడు. ఇరవై సంవత్సరాలు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ చేశాడు.



విద్యార్థి దశలో ఉండగానే పలు నాటకాలలో విభిన్న పాత్రలు పోషించి మెప్పించాడు.

భమిడిపాటి రాధాకృష్ణ రచించిన 'మనస్తత్వాలు' నాటకం

ఆంధ్ర అసోసియేషన్, కొత్తఢిల్లీ వారికోసం ప్రదర్శించాడు. ఆ అసోసియేషనుకు వి.వి.గిరి అధ్యక్షుడు. చైనా ఆక్రమణ పై తెలుగులో మొట్టమొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరి లలో ప్రదర్శించగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధానమంత్రి రక్షణ నిధికి ఇచ్చాడు.

మారుతీరావు రాసిన తొలి కథ 'ఆశాజీవి'. చైనా విప్లవంపై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం 'వందే మాతరం'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది. నాటి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి పి.వి. నరసింహారావు దానికి ఉపోద్ఘాతం రాశాడు. 1959, డిసెంబరు 16న 'రాగరాగిణి' అనే నాటకం అప్పటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదుట ప్రదర్శించ బడింది.

తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపరను ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్యపుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన 'కళ్ళు' నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, మరియు డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు.

1963లో 'డాక్టర్ చక్రవర్తి' చిత్రానికి స్క్రీన్ ప్లే రాశాడు. మారుతీరావుకు అది మొదటి సినిమా. తొలి ప్రయత్నం లోనే ఉత్తమ కథా రచనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు లభించింది. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నాడు.

1975లో కళ్ళు నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. ఈ నాటకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ అన్ని భారతీయ భాషల్లోకి అనువదించారు. ఇదే నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు సాహిత్యం వారికి పాఠ్యపుస్తకంగా ప్రతిపాదించారు.

2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కళారత్న పురస్కారం. బుల్లితెరపై ఈటీవీ నిర్వహిస్తున్న 'ప్రతిధ్వని' కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యాతగా వ్యవహరించి, అన్ని రంగాలకు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశాడు. ఈటీవీ నిర్వహించిన 'మనసున మనసై' అనే కార్యక్రమాన్ని నిర్వహించాడు. జెమిని టీవీ నిర్వహించిన 'ప్రజా వేదిక', మాటీవీ నిర్వహించిన 'వేదిక', దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన 'సినీ సౌరభాలు' మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు.

'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ' నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా వ్యవహ రించాడు. జాతీయ చలన చిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశాడు. గొల్లపూడి 80వ ఏట 2019 డిసెంబర్ 12న మరణించారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల

# విద్యారంగంలో పట్టు తప్పిన పాలన..?

## సీఎం మాటల్లో ఆంతర్యం? రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ప్రభుత్వ బడుల్లో 26 లక్షలే.. విద్యార్థులు!

**(రాష్ట్రవ్యాప్తంగా 12,474 ప్రైవేట్ పాఠశాల వైపు 47 లక్షల విద్యార్థులు మొగ్గు.?.ఈ వైఫల్యానికి కారణమేంటి? సీఎం దృష్టితో సంస్కరణలకు శ్రీకారం పడుతుందా? ప్రభుత్వ పాఠశాలలకు పునరుజ్జీవం సాధ్యమేనా?)**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా చేసిన ప్రసంగం రాష్ట్ర విద్యావ్యవస్థలోని లోపాలను, అసమతుల్యతను నిర్మొహమాటంగా ప్రశ్నించడం ద్వారా విద్యా వర్గాల్లో కలకలం రేపింది. ప్రభుత్వ విద్య పట్ల ఆయనకున్న మక్కువ, నాణ్యతను మెరుగుపరచాలనే సంకల్పానికి ఇది నిదర్శనం. ముఖ్యమంత్రి లేవనెత్తిన ప్రశ్నలు కేవలం విమర్శలుగా కాకుండా, ప్రభుత్వ పాఠశాలలకు సమూల సంస్కరణల శకానికి నాంది అని విద్యా విశ్లేషకులు బలంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించిన కీలకాంశం విద్యా రంగంలో ఉన్న గందరగోళ పరిస్థితిని తెలియజేస్తుంది: "రాష్ట్రంలో ఎం.ఏ., ఎం.ఎస్.సి., గోల్డ్ మెడల్స్ సాధించిన అత్యంత అర్హులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. అయినప్పటికీ, విద్యార్థులు లేకపోవడానికి, లేదా ఉన్నచోట ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడానికి గల కారణం ఎవరి నిర్లక్ష్యం?" ఈ ప్రశ్న ప్రభుత్వ ఉపాధ్యాయుల నాణ్యతను ప్రశ్నించడం కంటే, వారి అంకితభావం రాష్ట్ర విద్యార్థులకు అందడంలో జరుగుతున్న పాలనా వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ఈ ప్రశ్న వెనుక దాగి ఉన్న వాస్తవాలు గణాంకాల రూపంలో స్పష్టమవుతున్నాయి: రాష్ట్రంలో సుమారు 30,057 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా, వాటిలో కేవలం 26.29 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. దీనికి పూర్తి విరుద్ధంగా, కేవలం 12,474 ప్రైవేట్ పాఠశాలల్లో ఏకంగా 47.52 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య దాదాపు రెండింతలు ఉన్నప్పటికీ, విద్యార్థుల నమోదు మాత్రం ప్రైవేట్ రంగంలోనే రెండింతలు ఎక్కువగా ఉండటం రాష్ట్ర విద్యా రంగంలోని తీవ్రమైన అసమతుల్యతను సూచిస్తోంది. ఈ వ్యత్యాసం, ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులు విశ్వాసం కోల్పోవడానికి కారణమవుతున్న లోపాలపై తక్షణ చర్చకు దారితీసింది.

### ప్రభుత్వ పాఠశాలలో వ్యవస్థాపరమైన లోపాలు

విద్యా నిపుణులు,ఉపాధ్యాయుల నాణ్యతను ప్రశ్నించకుండా, ఈ పరిస్థితికి ప్రధాన కారణం వ్యవస్థాపరమైన లోపాలు అని విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో దీర్ఘకాలంగా పేరుకుపోయిన మౌలిక వసతుల కొరత, ఇంగ్లీష్ మీడియం బోధనలో నిలకడ లేకపోవడం మరియు ముఖ్యంగా ఫలితాల పట్ల జవాబుదారీతనం (Accountability) లోపించడం ప్రధాన ప్రతికూలతలుగా ఉన్నాయి. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నా, వ్యవస్థాపరమైన పట్టు లేకపోవడం వలన తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య పట్ల విశ్వాసం కోల్పోయి, ఖర్చు ఎక్కువైనా ప్రైవేట్ వైపు మొగ్గు చూపుతున్నారు. సీఎం ప్రశ్నించినా, ఈ పాత సమస్యలు తక్షణమే పరిష్కారం కాకపోతే, ఈ ప్రసంగం కేవలం రాజకీయ ప్రకటనగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

### ప్రైవేట్ విజయం వెనుక దాగున్న రహస్యం

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ పాఠశాలలు అధిక సంఖ్యలో విద్యార్థులను ఆకర్షించడంలో విజయం సాధించడం వెనుక ఉన్న అసలు రహస్యాన్ని విశ్లేషకులు గమనిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు తరచుగా మెరుగైన కమ్యూనికేషన్ పద్ధతులను అనుసరిస్తాయి, తల్లిదండ్రులకు తమ పిల్లల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తాయి. అలాగే, పాఠశాల యాజమాన్యాలు ఫలితాలు సాధించడంలో వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం, అధునాతన బోధనా పద్ధతులు (కొన్ని చోట్ల) అనుసరించడం వల్ల అవి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయుల నియామకంలో కఠిన ప్రమాణాలు పాటిస్తున్నా, నిత్య పర్యవేక్షణ మరియు బోధనేతర పనుల కారణంగా అసలు బోధన వెనుకబడుతోంది. ఈ పరిణామాలు ప్రభుత్వ విద్య యొక్క ప్రాముఖ్యతను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయి.

### విద్య రంగంలో సమూల సంస్కరణల మెరుపు..

అయితే, ఈ విమర్శల వెనుక ఒక బలమైన సానుకూల అంశం ఉంది. ముఖ్యమంత్రి స్వయంగా విద్యావ్యవస్థలోని లోపాలను గుర్తించి, ప్రశ్నించడం అనేది ప్రభుత్వ విద్యకు పునరుజ్జీవం ఇవ్వడానికి మొదటి సానుకూల అడుగు. సీఎం దృష్టి సారించడం వలన, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, డిజిటల్ తరగతి గదుల ఏర్పాటు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చర్యలు వంటి సమూల సంస్కరణలకు మార్గం సుగమం అవుతుంది. ప్రభుత్వ సంకల్పం తోడైతే ప్రభుత్వ విద్యకు మంచి రోజులు రావచ్చని విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### భవిష్యత్తులో మార్పు వస్తుందా? పాత లోపాలు మిగులుతాయా?

ఈ పరిస్థితి ప్రస్తుతం గందరగోళంలో ఉంది. ముఖ్యమంత్రి ప్రశ్నించిన తీరు ఆశాజనకంగా ఉన్నా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు తగ్గడానికి కారణం ఉపాధ్యాయుల నిర్లక్ష్యమా (వ్యక్తిగత లోపం), లేక పాలనా వైఫల్యం (వ్యవస్థాపరమైన లోపం) అన్న దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందనే దానిపైనే ప్రభుత్వ విద్య యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంది. ముఖ్యమంత్రి చర్యలు నిజంగా పటిష్టమైన సంస్కరణలకు, నిధుల మళ్లింపునకు దారితీస్తాయా, లేక కేవలం తాత్కాలిక ప్రకటనలకే పరిమితమై, పాత లోపాలను కొనసాగిస్తూనే ప్రభుత్వ విద్య మరుగున పడిపోయే ప్రమాదం ఉందా అనే గందరగోళం నెలకొంది. ఈ ప్రశ్నలకు సమాధానాలు రాబోయే ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు, విధానపరమైన నిర్ణయాలు వెల్లడిస్తాయి.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్... సూపర్ హిట్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ఆర్థిక ప్రపంచం ముందుకు తెచ్చిన మహత్తర ఘట్టంగా నిలిచింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో భరత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన ఈ మహా సమ్మేళనం తెలంగాణ ఆర్థిక భవిష్యత్తుకు కొత్త దిశా నిర్దేశం చేసిన ఆవిష్కరణ వేదికగా అభివర్ణించ బడింది. పెట్టుబడి దారులు, గ్లోబల్ సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, వందలాది సి ఇ లు, సాంకేతిక నిపుణులు, దౌత్య ప్రతినిధులు కలిసి రెండు రోజులపాటు తెలంగాణ అభివృద్ధి దిశలను విశ్లేషించి, సహకారం, పెట్టుబడి, భాగస్వామ్యాలపై నిర్ణయాలు తీసుకున్నారు. రెండు రోజుల సమయంలో మొదటి రోజు ₹3,97,500 కోట్లకు, రెండో రోజున ₹1,77,500 కోట్లకు కేంద్ర పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు వార్తలు సూచిస్తున్నాయి.

ఈ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి ఒప్పందాలు సుమారు రూ.5.75 లక్షల కోట్లకు చేరుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రం కొత్త పారిశ్రామిక యుగ ప్రవేశాన్ని ప్రపంచానికి తెలియజేసింది. ఈ పెట్టుబడులు డేటా సెంటర్లు, కృత్రిమ మేధ, ఫార్మా ఉత్పత్తి, ఎలక్ట్రానిక్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, హెల్త్–టెక్, తయారీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలకు విస్తరించడం ప్రత్యేక విశేషం. ముఖ్యంగా అతి పెద్ద డేటా




సెంటర్ ప్రాజెక్టుకు సుమారు 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రకటించ బడటం రాష్ట్రం డిజిటల్ ఎకానమీ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదనే సంకేతం ఇచ్చింది. 44 దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనడం తెలంగాణ గ్లోబల్ దృష్టిలో ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, అనేక అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు తమ సహకారం, సాంకేతిక మద్దతు, విధాన సూచనలు అందించేందుకు ముందుకు రావడం తెలంగాణ అభివృద్ధి ప్రయాణానికి అంతర్జాతీయ ధృవీకరణ లాంటిదిగా నిలిచింది. ఈ సమావేశంలో విడుదల చేసిన "Telangana Rising 2047" దూరదృష్టి పత్రం రాష్ట్రాన్ని 2047 నాటికిరాష్ట్రంలో 2047 నాటికి USD 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా మారాలన్న లక్ష్యంతో...ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ప్రతిపాదిస్తోంది. అలాగే అనేక రంగాల్లో సమగ్ర ప్రణాళికను సమర్పించింది.

ఈ విజన్‌లో సామాన్య ప్రజల జీవిత ప్రమాణాలను పెంచే సంక్షేమాభివృద్ధి, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, గ్రామ–పట్టణ సమగ్ర వృద్ధి...సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSME)లకు సులభ రుణాలు అందించే డేటా బ్యూరో వ్యవస్థ, భారీ డిజిటల్ మౌలిక వసతుల వంటి కీలక అంశాలు ఉన్నాయి. రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అవసరమైన నిపుణుల తయారీ, ఆరోగ్య–విద్య రంగాల్లో నాణ్యతపెంపు వంటి అంశాలు ఇందులో ప్రధాన ప్రాధాన్యం పొందాయి. సమ్మిట్ ముగింపు వేళ నిర్వహించిన 3,000 డ్రోన్ల లేజర్ షో ప్రపంచ దృష్టిని ఆకర్షించి గిన్నిస్ రికార్డు నమోదు చేయడం తెలంగాణ ప్రపంచ వేదికపై తన సత్తా ప్రదర్శనగా నిలిచింది. "Telangana is Rising. Come Join the Rise" అని ఆకాశాన్ని అలంకరించిన సందేశం ఈ సమ్మిట్ ఆత్మను ప్రతిబింబించింది. ఈ పెట్టుబడుల వల్ల రాష్ట్రంలో ప్రత్యక్ష–పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలు సృష్టించే అవకాశముంది. డేటా సెంటర్, శక్తి, ఫార్మా, తయారీ రంగాల విస్తరణ వల్ల స్థానిక యువతకు భారీ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. MSME రంగం కోసం రూపొందిస్తున్న క్రెడిట్ యాక్సెస్ విధానాలు చిన్న–చిన్న వ్యాపారాల ఆర్థిక శక్తిని పెంచుతాయి. పట్టణ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం, రోడ్లు, విద్యుత్, నీటి వసతుల విస్తరణతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. అయితే ఈ భారీ పెట్టుబడుల అమలులో భూమి వినియోగం, పర్యావరణ రక్షణ, నీటి సామర్థ్యం, స్థానిక ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలు కీలకం. పెట్టుబడులు ప్రకటించడమే కాకుండా అవి సమయానికి అమలు కావడం, ప్రాజెక్టులు ప్రారంభం కావడం, ఉద్యోగాలు సృష్టించబడడం ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా ఉంటుంది. ఉపయోగకర సమాజాభివృద్ధికి ఈ పెట్టుబడులు నిజమైన ఫలితాలు ఇవ్వాలంటే స్పష్టమైన కాలపట్టికలు, పారదర్శక విధానాలు, పర్యవేక్షణ వ్యవస్థలు అవసరం. మొత్తం మీద తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక శిల్పాన్ని నిర్మించే అత్యంత ప్రాముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ప్రపంచ దేశాల దృష్టిని తెలంగాణపై నిలిపి రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా మార్చే శక్తివంతమైన పునాది వేసింది. ప్రకటనలు, ఒప్పందాలు, దూరదృష్టి – ఇవి కలిసి తెలంగాణను నిజంగా రైజింగ్ రాష్ట్రంగా తీర్చిదిద్దే మార్గాన్ని స్పష్టతతో చూపించాయి. ఈ అవకాశాన్ని సుస్పష్టమైన అమలుతో, పారదర్శకతతో, సమగ్ర అభివృద్ధితో నిజమైన పురోగతిగా మారుస్తేనే తెలంగాణ 2047 విజన్ పరిపుష్టమవుతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్
9440595494



# బంగారం, వెండి ధరల దూకుడు

## రెండు లక్షలకు చేరువలో కిలో వెండి

దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

# ఎమ్మెల్యే జిఎంఆర్ బాటలో శీనన్న

- 5 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం
- కీలకపాత్ర పోషించిన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి
- గెలుపు దిశగా మరో 14 స్థానాలు
- భూత్పూర్ మండలంలో కీలకంగా మారిన శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం






**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** రాజకీయ రణ రంగంలోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే తనదైన చతురతతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలిగే నాయకుడిగా భూత్పూర్ మండల అధ్యక్షుడు కేసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎదిగారు. స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అతి కొద్ది కాలంలోనే అందరు మెచ్చిన నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు. భూత్పూర్ మండలంలో కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా రాణిస్తున్నారు. మూడో విడత ఎన్నికల్లో భాగంగా భూత్పూర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అందులో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలోని తాటికొండ, బట్టుపల్లి, ఏ విఆర్ కాలనీ, పెద్ద తండా, చౌల తండా గ్రామపంచాయతీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో మొత్తం ఐదు గురు సర్పంచులు అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు కావడం విశేషం. ఈ ఐదు గ్రామ పంచాయతీలో ఏకగ్రీవం కావడంలో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి గ్రామ అభివృద్ధికి పాటు పడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీలు భవిష్యత్తులో అభివృద్ధి బాటల్లో నడుస్తాయని ప్రజలకు భరోసా కల్పించారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుండి కావలసిన నిధులను స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో అందిస్తామని ఆయా గ్రామాల్లోనీ ప్రజలకు, పోటీలో ఉన్న అభ్యర్థులకు వివరించారు. దీంతో శ్రీనివాసరెడ్డి మాటలకు ఏకీభవించిన ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన ఇతర పార్టీల నుండి పోటీల్లో ఉన్న అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకుని ఏకగ్రీవం అయ్యేందుకు సహకారం అందించారు. దీంతో గతంలో ఎప్పుడు లేనంతగా భూత్పూర్ మండలంలో మంచి వాతావరణం నెలకొంది.

## ప్రచారంలో దూకుడు...

మండలంలోని 19 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల్లో ఐదు గురు సర్పంచులు ఏకగ్రీవం కాదా మరో 14 స్థానాల్లో ఎన్నికలు జర గనున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రజాబలం ఉండి గెలుపొంద గలిగే నాయ కులను ఎంపిక చేసుకుని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో అభ్యర్థులను ఖరారు చేయడంలో శ్రీనివాస్ రెడ్డి కీలక భూమిక పోషించినట్లు తెలు స్తుంది. శ్రీనివాస్ రెడ్డి సూచించిన నాయకులే పోటీలో ఉన్నట్లు స్థానిక నాలయకులు చెప్పుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 14 మంది సర్పంచు అభ్యర్థుల గెలుపుకు ఆయన శాయశక్తుల కృషి చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, స్థానిక నేతల సహకారంతో ప్రచార పర్వంలో శ్రీనివాస్ రెడ్డి దూసుకుపోతున్నారు. ప్రతి ఊరురూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు అండగా ఉంటూ ప్రచార పర్వాన్ని ముందుకు నడిపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కావలసిన సలహా సూచనలు ఇవ్వడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు తమ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తున్నారు. ఎప్పుడు లేనంతగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నిత్యం తమ వెంట ఉంటూ తమగెలుపునకు కృషి చేస్తున్న అధ్యక్షుడు తమకు దొరకడం ఎంత సంతోషంగా ఉందని అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## ఎమ్మెల్యే బాటలో శ్రీనివాస్ రెడ్డి...

నిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ అతి తక్కువ కాలంలో న్యాయవాది నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దూకుడును ప్రదర్శిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బాటలో నడుస్తూ ప్రజలకు కావలసిన సహాయ సహకారాలు అందించడంతో పాటు తన సొంత డబ్బుతో గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేయడంలో శ్రీనివాస్ రెడ్డి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. భూత్పూర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి ఎమ్మెల్యే ఎన్నికలు రావడంతో పాటు అదే సమయంలో భూత్పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డు రోజులు ఉన్న కాలంలోనే ఇబ్బందికర పరిస్థితుల్లో మండల పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి ముందుకు కదిలారు. అధ్య క్ష పదవి చేపట్టిన వెంటనే వచ్చిన ఎమ్మెల్యే ఎన్నికల్లో జి. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపు పొందెల చేయడంలో ఆయనకుల కీలకపాత్ర పోషించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో 11వేల పైచిలుకు ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బి.ఆర్.ఎస్ అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు రాగా, 2023 సాధారణ శాసనసభ ఎన్నికల్లో మాత్రం అందుకు దీటుగా గతం కంటే భిన్నంగా అత్యధిక ఓట్లు సాధించి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే మరోసారి సర్పంచ్ ఎన్నికలు రావడంతో ఈ ఎన్నికలను ఆయన సవాలుగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగా గతం కంటే భిన్నంగా ఐదు గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేయడంలో ఆయన చేసిన కృషి ఎంతో ఉన్నట్లు స్థానిక నేతలు కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం. ఇలా ప్రతి ఎన్నికను సవాలుగా తీసుకుంటూ గెలుపే లక్ష్యంగా ముందుకు పోవడంలో ఆయన ఆరితేరినట్లు స్థానిక నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో తన సత్తా చాటేందుకు సంసి ద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

# అవని

## ఆవిరి వేటితో పట్టాలి



**రాత్రి చలి, పగలేమో ఎండ.. భిన్న వాతావరణాలు.. పర్యావసానం జలుబు, దగ్గు. ఇలాంటప్పుడు సాధారణంగా వేడి నీటితో ఆవిరి పట్టడం మనకు మామూలే! అయితే ఈ సంప్రదాయ మార్గానికి ఇంకొన్నింటిని జోడించండి. త్వరిత ఉపశమనంతోపాటు అదనపు ప్రయోజనాలూ ఉంటాయంటున్నారు నిపుణులు.**

**పుదీనా..** ముక్కు బిగుసుకుపోయిందా? మరిగిన నీటిలో పుదీనా ఆకులు లేదా నూనె వేసి ఆవిరి పీల్చండి. దీనిలో ఉండే మెంతాల్ ఆ సమస్యను దూరం చేస్తుంది. జలుబు చేసినప్పుడు గొంతు నొప్పి మామూలే కదా! ఆ సమస్యకీ ఇది చెక్ పెట్టేస్తుంది. దీనిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఇవి ఆస్తమా ఉన్నవారికీ ఉపశమనం కలిగిస్తాయి.


**తులసి..** యాంటీ ఆక్సిడెంట్లతోపాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలెక్కువ. మరగ కాచిన నీటిలో కొన్ని తులసి ఆకులు వేసుకొని పీలిస్తే సరి. జలుబు, గొంతు నొప్పి, దగ్గు వంటివాటికి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు జ్వరం తగిలినట్లు ఉండే భావననీ దూరం చేస్తుంది. దీనిలోని అడాప్టోజెన్ ఒత్తిడినీ దూరం చేయగలదు.

రోజ్‌మెరి.. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలెక్కువ. బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడి వేగంగా జలుబు నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## రైస్ కేక్... కావలసిన పదార్థాలు

**ఇడ్లీ బియ్యం:** ఒక కప్పు, అటుకులు: అర కప్పు, పచ్చికొబ్బరి తురుము: ఒక కప్పు, కొబ్బరి పాలు: ఒక కప్పు, చక్కెర: అర కప్పు, డ్రై ఈస్ట్: అర టీస్పూన్, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: చిటికెడు, జీడిపప్పు, కిస్మిస్: ఒక టేబుల్ స్పూన్ చొప్పున. తయారీ విధానం ఇడ్లీ బియ్యాన్ని బాగా కడిగి నాలుగు గంటల పాటు నానబెట్టాలి. అటుకులను ఒక గిన్నెలో పోసి అర కప్పు నీళ్లుపోసి బాగా నాననివ్వాలి. మిక్సీ జార్‌లో అటుకులు, నానిన బియ్యం, కొబ్బరి తురుము, చక్కెర, ఈస్ట్ వేసి కొబ్బరిపాలు పోస్తూ మెత్తగా గ్రైండ్ చెయ్యాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని గంటపాటు పక్కనపెట్టాలి. బాగా పులిసిన ఆ మిశ్రమంలో చిటికెడు ఉప్పు వేసి కలగలపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నెయ్యివేసి జీడిపప్పు, కిస్మిస్ వేయించి పక్కనపెట్టాలి. స్టవ్‌మీద ఆవిరి గిన్నెపెట్టి నీళ్లుపోసి వేడి చెయ్యాలి. పిండి మిశ్రమాన్ని నెయ్యి రాసిన వెడల్పాటి గిన్నెలో పోసి ఆవిరిపై 20 నిమిషాలపాటు ఉడికించాలి. పైనుంచి వేయించిన డ్రైఫ్రూట్స్ వేసుకుంటే నోరూరించే వట్టాయప్పం సిద్ధం.

# మార్కెట్




## 2 కోట్ల మంది భారతీయులకు

### ఏఐపై నైపుణ్య శిక్షణ ఇస్తాం: సత్యా నాదెళ్ల

మైక్రోసాఫ్ట్ చైర్మన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు ఆయన తెలిపారు. క్లౌడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఫ్లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.


## లేబర్ కోడ్స్: టేక్‌హోమ్ శాలరీపై ఎఫెక్ట్..

### కార్మిక శాఖ క్లారిటీ



పాత కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చింది. వీటివల్ల చాలా మందికి చేతికందే వేతనం తగ్గుతుందన్న (టేక్‌హోమ్ శాలరీ) ప్రచారం ఊపందుకుంది. దీనిపై తాజాగా కేంద్ర కార్మిక శాఖ వివరణ ఇచ్చింది. టేక్‌హోమ్ శాలరీపై ఎలాంటి ప్రభావమూ పడబోదని తెలిపింది. సీటీసీలో బేసిక్ శాలరీ 50 శాతానికి పెరిగినా, అలవెన్సుల్లో కోత పడుతుందే తప్ప చేతికందే వేతనంపై ఎలాంటి ప్రభావమూ ఉండబోదని స్పష్టంచేసింది. కొత్త లేబర్ కోడ్స్ వల్ల ఉద్యోగుల చేతికందే వేతనంలో ఎలాంటి మార్పూ ఉండబోదని కార్మిక శాఖ తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రావిడెంట్ ఫండ్ చట్టబద్ధ వేతన పరిమితి రూ.15 వేలుగా ఉండడమే దీనికి కారణమని తెలిపింది. ఈ పరిమితిపై కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం ఉండబోదు కాబట్టి చేతికందే వేతనంలో ఎలాంటి మార్పూ ఉండబోదని స్పష్టంచేసింది. ఆ పరిమితికి మించి కాంట్రిబ్యూట్ చేయడమనేది స్వచ్ఛందమని, తప్పనిసరి కాదని తెలిపింది. దీన్ని ఓ ఉదాహరణతో వివరించింది. అనే వ్యక్తికి నెలకు రూ.60వేలు వేతనం అనుకుందాం. పాత కార్మిక చట్టాల ప్రకారం.. బేసిక్‌ం డీఏ భాగం రూ.20వేలు. అలవెన్సులు రూ.40 వేలు అందుతున్నాయి. అదే వ్యక్తి జీతంపై చట్టబద్ధ ఈపీఎఫ్ పరిమితి కింద ఉద్యోగి వాటా రూ.1800, యజమాని వాటా రూ.1800గా ఉంటుంది. అలాంటప్పుడు టేక్ హోమ్ శాలరీ రూ.56,400గా అందుతుంది. లేబర్ కోడ్‌ల అమలు తర్వాత కూడా ఈపీఎఫ్ గరిష్ఠ వేతన పరిమితిలో ఎలాంటి మార్పూ ఉండదు కాబట్టి అంతేమొత్తం వేతనంగా అందుతుందని స్పష్టంచేసింది. రూ.15 వేల వేతన పరిమితి అనేది తప్పనిసరిగా కంపెనీలు అమలు చేయాల్సిన పరిమితి అని కార్మిక శాఖ స్పష్టంచేసింది. కొత్త కార్మిక కోడ్‌లలో దీంట్లో ఎలాంటి మార్పూ లేదని స్పష్టంచేసింది. ఉద్యోగి, యజమాని పరస్పర అంగీకారంతో కావాలంటే పరిమితికి మించి కాంట్రిబ్యూట్ చేయొచ్చని పేర్కొంది. పరిమితి పెంచుకోవాలా వద్దా అనేది ఉద్యోగి, యజమానికి వదిలేసినట్లు కార్మిక శాఖ స్పష్టంచేసింది.అయితే, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి విషయాల్లో టేక్‌హోమ్ శాలరీపై ప్రభావం ఉండొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.


## రష్యా చమురు దిగుమతుల్లో వెనక్కి తగ్గని భారత్!



రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. అమెరికా ఆంక్షలకు తలొగ్గకుండా డిస్కౌంట్ ధరకు లభిస్తున్న చమురును ఎప్పటిలానే పెద్దమొత్తంలో దిగుమతి చేసుకుంటోంది. డిసెంబర్ నెలలో సగటున రోజుకు 18.5 లక్షల బ్యారెళ్ల చొప్పున చమురును దిగుమతి చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. నవంబర్‌లో 18.3 లక్షల బ్యారెళ్లను దిగుమతి చేసుకున్న భారత్.. డిసెంబర్ నెలలో దానిని మరింత పెంచుతోంది. దీంతో దిగుమతులు ఆరు నెలల గరిష్ఠానికి చేరనున్నాయని కమోడిటీ అనలిస్ట్ కెప్లర్ పేర్కొంది. ఈ ఏడాది జూన్‌లో గరిష్ఠంగా రోజుకు 21 లక్షల బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంది. ఆ తర్వాత ఇదే అత్యధికం కానుంది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో రష్యాపై ఒత్తిడి పెంచేందుకు మాస్కోకు చెందిన ఆయిల్ ఉత్పత్తిదారులైన లుకోయిల్, రాస్‌నెఫ్ట్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ దిగుమతులు తగ్గుతాయని భావించారంతా. కానీ, భారత్ మాత్రం చమురు కొనుగోళ్ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గలేదని గణాంకాలు చెబుతున్నాయి. గుజరాత్‌లోని వాడినార్ పోర్ట్‌కు డిసెంబర్‌లో రోజుకు సగటున 6.58 లక్షల బ్యారెళ్ల రష్యన్ చమురు దిగుమతి అయ్యే అవకాశం ఉందని కెప్లర్ పేర్కొంది. నవంబర్‌లో ఈ మొత్తం 5.61 లక్షల బ్యారెళ్లుగా ఉండగా.. 2025లో సగటున 4.31 లక్షల బ్యారెళ్లతో పోలిస్తే ఈ మొత్తం చాలా ఎక్కువని తెలిపింది. నయారా ఎనర్జీ వాడినగర్ పేరుతో రిఫైనరీని నిర్వహిస్తోంది. ఈ సంస్థలో రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్‌కు 49.13 శాతం వాటా ఉండడం గమనార్హం. ఈ రిఫైనరీ రోజుకు సగటున 4.05 లక్షల బ్యారెళ్ల ముడి చమురును శుద్ధి చేయగలదు. రష్యా ఆయిల్‌పై ఆంక్షలు తొలగి, రిఫైన్డ్ ఉత్పత్తులపై నిబంధనలు సడలిస్తారన్న ఆశతో నయారా ఈ చమురును పెద్దమొత్తంలో నిల్వ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం రష్యా చమురు దిగుమతులను తగ్గించుకుంటోంది. నవంబర్‌లో 5.52 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకున్న ఈ సంస్థ.. ఈసారి 2.93 లక్షల బ్యారెళ్లను మాత్రమే దిగుమతి చేసుకోబోతోందని కెప్లర్ పేర్కొంది. అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్ ఈ నిర్ణయం తీసుకోగా.. దేశీయ చమురు సంస్థలు మాత్రం 9.04 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకునేందుకు సిద్ధమవుతున్నాయి. రష్యా చమురు దిగుమతుల విషయంలో అమెరికా ఆంక్షల ప్రభావం భారత్‌పై లేనట్లేనని దీనిద్వారా అర్థమవుతోందని కెప్లర్ తెలిపింది. మరోవైపు చైనా మాత్రం రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లను యథాతథంగా కొనసాగిస్తోంది.

## అమెరికా బాటలోనే మెక్సికో..

### భారత్‌పై 50 శాతానికి సుంకాలు పెంపు



భారత్‌పై అమెరికా భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ట్రంప్ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇక ఇప్పుడు తాజాగా అమెరికా బాటలోనే మరో దేశం కూడా ఇండియాకి షాకిచ్చింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాల పై సుంకాలు విధించేందుకు మెక్సికో సిద్ధమైంది. భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కనీసం 5 శాతం నుంచి 50 శాతం వరకు దిగుమతి సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 76 మంది అనుకూలంగా, 5 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కొత్త సుంకాలు వచ్చే ఏడాది నుంచే అమల్లోకి రానున్నాయి. దుస్తులు, లోహాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉక్కు సహా అనేక ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుంది. ఈ నిర్ణయంతో దక్షిణాసియా దేశాలపై మెక్సికో వాణిజ్య యుద్ధం ప్రకటించినట్లైంది. ఈ సుంకాలు దేశీయ తయారీని పెంచేందుకు, ముఖ్యంగా చైనాతో పెరుగుతున్న వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించినవిగా క్లాడియా ప్రభుత్వం చెబుతోంది.

## ఏథర్ రిజ్టా విక్రయాల్లో దూకుడు..

### 20 నెలల్లో 2 లక్షల మైలురాయి

ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీకి చెందిన ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్ రిజ్టా అరుదైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 2 లక్షల విక్రయాల మైలురాయిని అందుకుంది. ఈ ఏడాది మే నెలలోనే లక్ష స్కూటర్ల మైలురాయిని చేరుకున్న.. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్.. ఏడు నెలలు తిరగకముందే మరో లక్ష స్కూటర్లను విక్రయించింది. ఏథర్ ఎనర్జీ విక్రయిస్తున్న వాహనాల్లో బెస్ట్ సెల్లింగ్ మోడల్‌గా నిలిచింది. 2024 ఏప్రిల్‌లో రిజ్టాను ఏథర్ ఎనర్జీ లాంచ్ చేసింది. అప్పటి వరకు కేవలం దక్షిణాది రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన ఏథర్‌ను.. మధ్య భారతానికి విస్తరించడానికి ఈ స్కూటర్ ఎంతగానో దోహదపడింది. ఏథర్ మొత్తం విక్రయాల్లో ఒక్క రిజ్టా వాటానే 70 శాతం మేర ఉందంటే ఈ స్కూటర్‌కున్న డిమాండ్ ఏపాటిదో తెలుస్తోంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఈ ఏడాది (క్యాలెండర్ సంవత్సరం) క్యూ1లో 7 శాతంగా ఉన్న ఏథర్ మార్కెట్ వాటా.. క్యూ3లో 14 శాతానికి పెరిగింది. పంజాబ్‌లో 8 నుంచి 15 శాతానికి, ఉత్తర్‌ప్రదేశ్‌లో 4 నుంచి 10 శాతానికి పెరిగింది. ఏథర్ రిజ్టా ఫ్యామిలీ స్కూటర్ ద్వారా మధ్య, ఉత్తర భారతంలో తమ మార్కెట్ బాగా వృద్ధి చెందిందని ఏథర్ ఎనర్జీ సీబీఓ రవ్‌నీత్ సింగ్ తెలిపారు. తమ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను, తమ మార్కెట్ వాటాను మరింత పెంచుకుంటామని తెలిపారు. ఇక రిజ్టా విషయానికొస్తే.. ఇది రెండు మోడళ్లలో లభ్యమవుతుందది. రిజ్టా ఎస్, రిజ్టా జడ్. రిజ్టా ఎస్ 123 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్‌తో తీసుకొచ్చారు. రిజ్టా జడ్ సింగిల్ ఛార్జ్‌తో 159 కిలోమీటర్లు ప్రయణించొచ్చు. విశాలమైన సీట్, అధిక స్టోరేజీ కెపాసిటీ, లెగ్‌స్పేస్ కారణంగా ఈ స్కూటర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. దీనికితోడు స్కిడ్ కంట్రోల్, ఫాల్ సేఫ్, ఎమర్జెన్సీ స్టాప్ సిగ్నల్, థెఫ్ట్ అండ్ టో అలర్ట్స్, పింగ్ మై స్కూటర్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. భారత్ సహా శ్రీలంక, నేపాల్‌లోనూ దీన్ని ఏథర్ విక్రయిస్తోంది

### నియోజకవర్గం సమస్యలు, కొత్త డివిజన్లపై
# మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం):** హైదరాబాద్ నగరంలో ఐటీ శాఖ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, కొత్తగా ఏర్పటైనా డివిజన్ లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు,నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో డివిజన్ల పేరు మార్పుకు సహకరించండి

### డిసిసి అధ్యక్షుని కలిసిన జవహర్ నగర్ నాయకులు



**జవహర్ నగర్, డిసెంబర్ 11 ( నినాదం):** నూతనంగా ఏర్పడ్డ బృహత్ మహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి) లోని భాగమైన జవహర్ నగర్ ప్రాంతపు డివిజన్ల పేరు మార్పునకు సహకరించ వలసిందిగా కోరుతూ జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువా రం డిసిసి అధ్యక్షులు వజ్రష్ యాదవ్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో విలీనమైన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను రెండు డివిజన్లుగా విభజించడం జరిగిందని అందులో ఒకటి చంద్రపురి కాలనీ రెండు జవహర్ నగరని ఈ విషయాలు ప్రభుత్వ రాజపత్రంలో ముద్రించడం జరిగిందని ఈ విషయమై జవహర్ నగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజలు అభ్యంతరాలు సూచనలు మార్పులు కోరుతూ వినతి పత్రాలు ఈనెల 16వ తేదీలో కూడా ఇవ్వవచ్చునని తద్వారా మార్పు లు చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విషయమై పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కోటేష్ గౌడ్, కల్లేపల్లి సదానంద్, బల్లి శ్రీనివాస్ గుప్తా, మారగోని వెంకటేష్ గౌడ్, కుతాడి సాయి, ప్రేమల శ్రీనివాస్, శా గంటి వెంకటేష్, పొలాస కిరణ్, సునీల్, దుర్గేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 11 (నినాదం):** అల్వాల్ పట్టణ పరిధిలోని టెంపుల్ ఆల్వాల్ లోని శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర దేవస్థానం శ్రీ గుండం బాలాజీ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్తలు పరాంకుశం మాధవా చార్యులు, పరంకుశం కృష్ణ మాచార్యులు, కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అన్నదానం



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (నినాదం) :** ఐడియల్ కుకట్ పల్లి చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధినేతలైన వెంకటస్వామి చిరంజీవి ఆధ్వ ర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి గ్రామం చెందిన పెద్ద గొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకా ర్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా తమతల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం న్యూ శక్తి దివ్యాంగుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### సోమిరెడ్డి నరేష్ రెడ్డి



**సిద్దిపేట(నంగునూరు) నినాదం:** మైసంపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగ సోమిరెడ్డి నరేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేయగా గ్రామ యువత ప్రతి ఓటర్ కూడా పుట్ బాల్ కు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారు. ఇక్కడ నీ గుర్తు ముఖ్యం కాదు నీ మంచి మనస్తత్వం కలుపుగోలుతనమే నీకు భారీ మెజార్టీ ఇస్తుందని భరోసా ఇస్తున్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నా పాత్ర మీ అందరికీ తెలిసిందే గ్రామంలో అందరి కష్టసుఖాల్లో అపద సంపద సమయాల్లో అందుబాటులో అండగా ఉంటు ఎల్లప్పుడూ గ్రామాభివృద్ధే నా లక్ష్యం గ్రామ ప్రజలకు సేవ చెసే అవకాశం అందించి మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని అని అన్నారు

# డిసెంబర్ 20వ తేదీ లోగా ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి

### డిసెంబర్ 20 వరకు పెనాల్టీ లేకుండా అవకాశం
### వ్యాపారులకు జిహెచ్ఎంసి విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబర్ 11, (నినాదం) :** గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను డిసెంబర్ 20, 2025 లోపు రెన్యువల్ చేసుకోవాలని జిహెచ్ఎంసి కోరింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నిర్ణయించిన గడువు లోపు రెన్యువల్ చేస్తే ఎటువంటి పెనాల్టీ ఉండదని స్పష్టం చేసింది. జిహెచ్ఎంసి ఆమోదించిన రీన్యువల్ పెనాల్టీ వివరాలు ఇలా ఉన్నాయి. డిసెంబర్ 20 లోపు ఎలాంటి పెనాల్టీ ఉండదు. డిసెంబర్ 21 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు 25 శాతం పెనాల్టీ, ఫిబ్రవరి 20, 2026 తరువాత 50 శాతం పెనాల్టీతో రెన్యూవల్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. పెనాల్టీ లేకుండా రెన్యువల్ కు చివరి తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో, చివరి నిమిషం రద్దీ, పెనాల్టీలు తప్పించుకోవాలంటే వ్యాపారులు ముందుగానే రీన్యువల్ పూర్తి చేసుకోవాలని జిహెచ్ఎంసి సూచించింది.

# ప్రజల మౌలిక సదుపాయాల కల్పనే ప్రథమ ప్రాధాన్యం

### అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం ఉండకూడదు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని వార్డు నం.125 పరిధిలో ఉన్న రోడమేస్త్రీ నగర్ "బి " కాలనీలో నెలకొన్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులు కె. పి. వివేకానంద సంబంధిత శాఖ అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్ల దుస్థితి, వర్షాకాలంలో నిల్వ ఉండే మురుగు నీరు, డ్రైనేజీ అడ్డంకుల వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను నిశితంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, జిహెచ్ఎంసీ అధికారులు తగిన చర్యలు చేపట్టి సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజ్ మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"ప్రజల మౌలిక సదుపాయాలే ప్రథమ ప్రాధాన్యం అని పేర్కొన్నారు. రోడమేస్త్రీ నగర్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం. అభివ ృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని" స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిష్టప్ప, స్థానికులు షేక్ ముజ్జు, షేక్ అమీర్, ఫర్హానా బేగం, షమీమ్ బేగం, షాహ్ నవాజ్, శాదూల్, మొహసీన్, పార్టీ నాయకులు కస్తూరి బాలరాజు, కమలాకర్, తెలంగాణ సాయి మక్సూద్ అలీ, ఇబ్రహీం, ఇమ్రాన్, నాగేష్, మహేష్,చెట్ల వెంకటేశ్, మద్దెల సాయిబాబా, శివ నాయక్, బాబి చౌదరి, హనుమంత్ నాయక్, లక్ష్మణ్, జునైద్ మరియు కాలనీ పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకై కమిషనర్‌కు వినతి



**కాప్రా, డిసెంబర్ 11 (నినాదం):** మీర్పేట్ - హెచ్ బీ కాల నీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు సం బంధించి వివి ధ అభివ ృద్ధి పనుల నిమిత్తం జిహెచ్ఎంసి కమీషన ర్ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ సంబంధించి అభివ ృద్ధి పనుల నిమిత్తం కమిషనర్ ని కలవడం జరిగిందని లక్ష్మీనగర్ నుండి నవో దయనగర్ వరకు, లక్ష్మీనగర్ నుండి ఎన్ఎఫ్సీ కాంపౌండ్ వాల్ వరకు, కట్ట మైసమ్మ ఆలయం నుండి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 మరియు కృష్ణ నగర్ రోడ్ నెంబర్ 8 నుండి రైల్వే ట్రాక్ వరకు బాక్స్ డ్రైన్ వర్క్ పనుల నిమిత్తం వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

## అల్వాల్ డివిజన్‌ను.. టెంపుల్ అల్వాల్ డివిజన్‌గా మార్చవద్దు

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, డిసెంబర్ 11( నినాదం) :** డివిజన్ల పునర్విభజన పై పలు అంశాలపై అభ్యంతరం తెలుపుతూ అల్వాల్ ఏఎంసీ హేమలతకు కార్పొరేటర్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. అల్వాల్ డివిజన్ ను టెంపుల్ అల్వాల్ గా మార్చవద్దని అల్వాల్ డివిజన్ గానే కొనసాగించాలని పలు కాలనీల ను తిరుమల ఎన్క్లేవ్. రిట్రీట్ కాలనీ. వెంకటరమణ కాలనీ. చంద్రపురం కాలనీలను యధావిధంగా అల్వాల్ డివిజన్ కొనసాగించా లని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి వినతి పత్రంలో కోరారు

# విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**అల్వాల్, డిసెంబర్ 11 (నినాదం):** మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమావేశానికి సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ వెంకన్న ఎస్ ఈ అన్వర్ భాష డి ఈ, టెక్నికల్ డి ఈ సూర్యనారాయణ పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సింగిల్ ఫేస్ కనెక్షన్లను అవసరమైన ప్రతి ప్రాంతంలో త్రీఫేస్‌గా మార్చాలని. విద్యుత్ లోడ్‌ను తగ్గించి సరఫరాను మెరుగుపరచేందుకు కీలక ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని. విద్యుత్ లైన్ వ్యవస్థను బలోపేతం చేసి కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి. భద్రత, నాణ్యత కోసం అవసరమైన చోట బంచ్ కేబుల్స్ వేసే పనులు చేపట్టాలి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలకు అధికారులు సానుకూలంగా స్పందించి, అభివ ృద్ధి పనులను వేగంగా పూర్తి చేసే దిశగా పూర్తి సహకారం అందిస్తామని అధికారం తెలిపారు. ఈ సమావేశంతో మల్కాజ్గిరి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మరింత బలం లభించనుంది.

# భూముల ధరలను పెంచుకోవడం కోసమే ఒక నిర్ణయం తీసుకున్నాం



**రాజేంద్రనగర్ డిసెంబర్ 11 నినాదం :** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచన లేకుండా వారి స్వార్థానికి వారి భూముల ధరలను పెంచుకోవడం కోసం ఒక అనాలోచిత నిర?యాన్ని తీసుకోవడం జరిగిందని మనికొండ టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ఏర్పాటు జరిగిన తరువాత ఐదు సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్న 25 శాతం మాత్రమే డ్రైనేజీ వ్యవస్థ, రోడ్స్ నిర్మాణం జరిగినవి. ఇంకా 75 శాతం డ్రైనేజీ వ్యవస్థ , రోడ్స్ నిర్మించాల్సి ఉండగా, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన వర్షాలు పడ్డప్పుడు మణికొండ ప్రాంతం నీటిలో మునిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. . మున్సిపాలిటీ ఉంటే ఇంకో పదిహేను సంవత్సరాలలో మణికొండ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేయడానికి అవకాశం ఉండేదని అలా కాకుండా ఉన్నట్లుండి కార్పొరేషన్ లో విలీనం చేయడం వలన అభివ ృద్ధి కుంటుపడుతుందని ఆయన తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి పదివేల మంది ఉద్యోగస్థులు అవసరమైతే దాదాపు మూడు వేల మంది ఉద్యోగస్తులతో సతమతమవుతూ రోడ్స్ కి ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలతో నిండిపోయి, రోడ్స్ అన్ని గుంతలమయమై ఇబ్బంది పడుతుంటే ఇపుడిపుడే అభివ ృద్ధి చెందుతున్న మణికొండ, నర్సింగి, బండ్లగూడ మున్సిపాలిటీలను తీసుకెళ్లి అలా జిహెచ్ఎంసిలో కలపడం అభివ ృద్ధిని అడ్డుకున్నట్లే అని ఆయన అన్నారు. 300 వార్డ్ లతో మహా నగరపాలక ను ఏర్పాటు చేశారు అన్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయాల వద్దకు వెళ్ళితే వారి సమస్యలు వినే వాళ్ళు లేక ఇబ్బందులు పడతారు. ప్రభుత్వం ఒక నిర?యం తీసుకున్నప్పుడు ప్రజల అవసరాల ద ృష్ట్యా ఒకటికి రెండు సార్లు ఆలోచించి నిర?యం తీసుకుంటే బాగుండేదని ఆయన తెలియజేశారు. ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి ప్రస్తుత %+నవీజ% కార్యాలయానికి ఫోన్ చెయ్యడానికి ప్రయత్నం చేస్తుంటే ఫోన్ నెంబర్ లు పనిచేయని పరిస్థితి. ఇప్పుడు ఇలా ఉంటే మహా నగర పాలక సంస్థ ఏర్పాటు ఐతే ప్రజల పరిస్థితి ఏంటో ఆలోచించండి. సమగ్ర అభివ ృద్ధి జరగాలని పదే పదే చెబుతున్నారు, అలా జరగాలంటే మొదట టౌన్ ప్లానింగ్ సెక్షన్ ని ప్రక్షాళన చేయాలని , సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అలా ఏమీ చెయ్యకుండా, ఏది ఆలోచించకుండా నేను అనుకున్నది జరగాలి అనే ధోరణి కరెక్ట్ కాదని ఆయన అన్నారు .కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లు అవుతుంది. కాబట్టి ప్రభుత్వం మళ్లీ ఒకసారి పునరాలించుకొని నిర?యం ఆయన తెలియజేశారు

# రెండోరోజున గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి పెద్దఎత్తున సందర్శకులు



**హైదరాబాద్, డిసెంబర్11(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు సందర్శించారు. నేడు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు "డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్స్ట్-జెన్ టూరిజం" అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాటాడారు. అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పేస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్, టూరిజం, ఎడ్యుకేషన్,,కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని అధికారులు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజా అవసరాలకు అనుగు ణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో రూ.15,00,000 అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిధుల మంజూరి కొరక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ రాయదుర్గం కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయ దుర్గం కాలనీలో అభివృద్ధిలో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము నిధులు మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినదన్నారు. నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. చిన్న చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు గణేష్ ముదిరాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# పేదల కోసం ఆస్తులను అమ్ముకున్న ప్రజా నాయకుడు

### నిజాం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన నేత
### రాజ్యసభ సభ్యునిగా కొనసాగినబి ఎస్ వెంకట్రావు
### వెంకటాపురంలో ఘనంగా 127వ జయంతి వేడుకలు



**అల్వాల్, డిసెంబర్ 11 (నినాదం) :** నిరంతరం పేదల కోసమే పోరాడి సేవలందించిన నాయకుడు నిజాం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి బిఎస్ వెంకట్రావుని బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అర్బన్ కార్యదర్శి చింతల మాలిక రెడ్డి కొనియాడారు. గురువారం బిఎస్ వెంకట్రావు 127 జయంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురంలోఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ మిగిలిందివిశ్వవిద్యాలయం నిర్మిస్తేనిజం ప్రభుత్వం ద్వారా బిఎస్ వెంకట్రావు కోటి రూపాయల విరాళాన్ని అంబేద్కర్ అందించార ని చెప్పారు. ఆపరేషన్ పోలోలో నిజాం ప్రభుత్వం పోయి భారత ప్రభుత్వం వచ్చినప్పుడు కంటోన్మెంట్ బొల్లారం అల్వాల్ ప్రాంతంలో బ్రిటిష్ అధికారుల వద్ద పనిచేసిన జీతగాళ్లకు ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతుంటే వెంకటాపురంలో తన సొంత స్థలంలో పేదల ఇండ్ల కోసం దానమిచ్చారని బిఎస్ వెంకట్రావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా బిఎస్ వెంకట్రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళి కార్యక్ర మంలో సమంత రాపత్రికా ఏడిటర్ ఎస్ వరుణ్‌కుమార్, మాజీ ఐడిఏ ఎస్ అధికారి పిఎస్ఎన్ మూర్తి , సిద్దోజీ, అంబే ద్కర్ యువజన సంఘ రాష్ట్ర ప్రెసిడెంట్ కే. వినయ్ కుమార్, బీజేపీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అర్బన్ కార్యదర్శి చింతల మాణిక్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు,రాపర్తి చంద్రశేఖర్ , బి కృష్ణ , బాల మల్లేష్, అరోమాల అసోసియేషన్ నాయకులు బి. పి. రాజు, సురేష్, జయదేవ్, రాము, రాజు, లు పాల్గొని విజవంతం చేశారు

# మాజీ కార్పొరేటర్ సామా రమణరెడ్డికు ఘన సన్మానం



**మహేశ్వరం, డిసెంబర్ 11 (నినాదం) :** చంపాపేట్ డివిజన్‌లోని మాధవనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఇటీవల ఎన్నికైన అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ గురువారం మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడిన గోపాల్ ముదిరాజ్, మాధవనగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న రహదారి మరమ్మతులు, డ్రైనేజీ సదుపాయాల అప్‌గ్రేడ్, వీధిదీపాలు, శుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా మాజీ కార్పొరేటర్ సహకారం అందించాలని కోరారు. సామ రమణారెడ్డి మాట్లాడుతూ, కాలనీలో అవసరమైన పనులకు తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలు, అభ్యర్థనలను ప్రాధాన్యంగా తీసుకుని పని చేయడం తమ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి, అలాగే చంపాపేట్ డివిజన్ టిడిపి మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంతంగా తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు

### ఓట్ల లెక్కింపు పర్యవేక్షించిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం):** కరీంనగర్ జిల్లాలో తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతియుత వాతావరణంలో కొనసాగుతోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మొదటి దశ ఎన్నికలు జరుగుతున్న ఐదు (05) మండలాల్లోని పలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను గురువారం ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.సీపీ గౌష్ ఆలం ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, ఓట్ల కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, సరిపడా బలగాలను కేటాయించామని సీపీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే ఐదు మండలాల పరిధిలో 163 సెక్షన్ (భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, ఐదు కంటే ఎక్కువ గుమిగూడుట నిషేధం అని తెలిపారు.అంతేకాకుండా, గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట పూర్తిగా నిషేధం అని తెలిపారు.ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించారు.తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### ధర్మపురిలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ
### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి అడ్లూరి



**ధర్మపురి ప్రతినిధి. డిసెంబర్ 11 (నినాదం):** ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం ధర్మపురి మండలంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వారికి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా భా.రా.స పార్టీ మండల అధ్యక్షుడు మొగిలి శేఖర్, మాజీ సౌళ్ళ భీమన్న ,జైన సహకార సంఘ చైర్మన్ సౌళ్ళ నరేష్, గడ్డం సత్యనారాయణ గౌడ్ తో సహా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు. పలువురు నాయకులుపార్టీలో చేరిన సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సాదర స్వాగతం పలుకుతున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో పడిన బాధలు, అవమానాలు భరించలేక,ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ధర్మపురి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భాగస్వాములైనారని అన్నారు. 2009 నుండి ఇప్పటి వరకు అనేక కష్టాలు ఎదురైనప్పటికీ ప్రజలను నమ్ముకొని ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజలకు వారి కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉన్నానన్నారు. 10 సంవత్సరాల పాటు కష్టాల్లో తన వెంట పార్టీ వెంట ఉన్న కార్యకర్తలను మర్చిపోనని, ఎల్లప్పుడూ కార్యకర్తలకు కాపాడుకుంటామని మంత్రి అన్నారు. ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దయతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. త్వరలో రోల్లవాగు ప్రాజెక్టును పూర్తి చేస్తామని,రానున్న పుష్కరాలు కూడా అందరి సలహాలు,సూచనలు తీసుకొని ముందుకు వెళ్తామని అన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై పార్లమెంట్లో చర్చించాలి

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి
### బీసీ నేత ఎంపీ, ఆర్ కృష్ణయ్య గళం విప్పాలి



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 11 (నినాదం):** జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ అమలు కోసం కృషి చేయాలని అన్నారు. రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో చేర్చితేనే 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అని తెలిపారురిజర్వేషన్లు స్థానిక సంస్థలకేపరిమి తంకాదు,విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలులో ఉండాలని అన్నారు. 50 శాతం రిజర్వేషన్ పరిమితితొల గించేలా చర్యలు చేపట్టాలని అన్నారు రాహుల్ గాంధీ,ఆలోచనతో 42శాతం రిజ ర్వేషన్ తెరపైకి తీసుకువచ్చారన్నారు,అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్ కు అనుకూలం గా ఉంటుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం 9వ షెడ్యూల్ లో చేర్చాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే 42 శాతం రిజర్వే షన్లు అమలు అమలు చేయవలసి వస్తుందని అన్నరు. గ్రామపంచాయతీలకుఎన్నికలునిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేనిధులు పొందలేకపోతున్నామన్నారు సామాజికంగా వెనకబాటు తనానికి గురి అవుతున్న బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ అమ లుకు అనుకూలమని, చెబుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లు అచరణలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు. బలహీన వర్గాల తరపున ఆర్ .కృష్ణయ్య చేస్తున్నపోరాటం అభినందనీయం ఉన్నారు.అన్ని రాజకీయ పార్టీలను సమన్వయ పరిచి, లోకసభ, రాజ్యసభలో చర్చించే అంశంగా లేవనెత్తేలా,ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాన్నరు.బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల కి పరిమితమైంది కాదన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం చొరవ తీసుకోవాలని అన్నారు.బలహీన వర్గాల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం, అన్ని రాజకీయ పార్టీలపై బాధ్యత ఉన్నదన్నారు. స్వర్గీయ మాజీప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ, పాలనా కాలంలోకేంద్రం నుండినేరుగాగ్రామపంచాయతీలకు నిధులు అందేలా చర్యలు చేపట్టారన్నారు, ఈ సమావేశంలో టి.పి.సి.సి. రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య మాజీ కౌన్సిలర్లు ఎలిగేటి నరసయ్య, అబ్దుల్ బారి, పుప్పాల అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ చందా రాధా కిషన్ రావు, తో పాటు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధ్యతగా పని చేస్తే నాయకులవుతారు

### టీఎన్జీవోల సంఘం జిల్లా దారం శ్రీనివాసరెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం):** తెలంగాణ ఎన్జీవోల సంఘానికి అనుబంధంగా ఉన్న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం, రాష్ట్ర కార్యదర్శిగా అకుల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంఘం సభ్యులందరూ ఆనందం వ్యక్తం చేశారు. వారితో పాటు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి సత్యనారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శులు పోరండ్ల రాకేష్ , కల్వకుంట్ల జగదీష్ కుమార్ ని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,సేవకులే నాయకులు ఔతారు నాయకుడి కోసం ఎదురు చూడవలసిన పని లేదని బాధ్యత తీసుకుని పని చేస్తే నాయకులవుతారని దానికి నిదర్శనం ఈ ఎన్నికని వారు అభిప్రాయపడ్డారు భూపరిమాణం, భూ పత్రాల సంరక్షణ, భూసంబంధిత ప్రజా సేవలు, రెవెన్యూ పునర్విభజన వంటి కీలక రంగాలలో ప్రభుత్వానికి బలం చేకూర్చే అతిముఖ్యమైన విభాగాలలో ఒకటిగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తోందని ఈ విభాగం ఉద్యోగుల ఐక్యత, సమస్యల పరిష్కారం, సంక్షేమం, సేవల ప్రమాణాల పెంపు వంటి అంశాలలో సంఘం నిరంతరం కృషి చేస్తోందని సంఘం అభివృద్ధి, ఉద్యోగుల హక్కులు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు ఎన్నికైన ఈ కొత్త నాయకత్వం బలంగా పని చేయాలని వారు అభిప్రాయపడ్డారు అదేవిధంగా, ఈ ఎన్నికల ప్రక్రియ చక్కగా పూర్తికావడానికి సహకారాన్ని అందించిన రాష్ట్ర ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ గారికి, కార్యదర్శి ముజీబ్ గారికి తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా పక్షాన మరియు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం నాయకులు జీవన్ రెడ్డి, బరిగేల శ్రీనివాస్ ,మాడిశెట్టి ఫణి సంతోష్ కుమార్ , కుర్ర మధు, సంపత్ కరుణాకర్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన గరిగంటి శ్రీధర్

### -మృతురాలి అంత్యక్రియలో పాల్గొని పాడె మోసిన యువ నేత



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో అద్దూరి రాజమ్మ (70) అనారోగ్యంతో మృతిచెందగా సర్పంచ్ బరిలో ఉన్న గరిగంటి శ్రీధర్ ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గురువారం రాజమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీధర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించి వారికి అండగా నిలిచారు. అంతేకాకుండా మృతురాలి శవయాత్ర లో పాల్గొని ఆమె పాడె మోసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సర్పంచ్ బరిలో నిలుచున్న గరిగంటి శ్రీధర్ ఎన్నిక కాకముందే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గ్రామస్తులు ఆయనను అభినందించారు. ఊరి కోసం ఏదో చేయాలన్న తపన గలిగిన ఇలాంటి నాయకుడిని ఎన్నుకోవాలని స్థానికులు చర్చించుకోవడం కనబడింది.


# సమద్ నవాబ్ జీవితం ఈతరం కాంగ్రెస్ కార్యకర్తలకు ఆదర్శం

### -కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ డిసెంబర్ 11(నినాదం):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, కరీంనగర్ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ వ్యవస్థాపక కార్యదర్శి, ఇదారా ఎ ఖాదీమానే మిల్లత్ వ్యవస్థాపకుడు అబ్దుల్ సమద్ నవాబ్ ఇటీవలే హఠాన్మరణం చెందగా ఆయన కుటుంబాన్ని గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్సేనీపురాలోని మృతుడి నివాసంలో కుమారులు నవీద్, ఆహాద్, షాహిద్ ఆఫ్రిది తో పాటు ఆయన సోదరులను వారి కుమారులను పరామర్శించారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు నవాబ్ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. క్రమశిక్షణతో తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమద్ నవాబ్ అలుపెరుగని కృషి పోరాటం చేశారన్నారు. ఈ తరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమద్ నవాబ్ ఆదర్శమని ఆయన మరణం తనను కలిసివేసిందన్నారు. పోరాట పటిమ, పట్టుదల కలిగిన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సేవలకు గుర్తింపుగా ఆయన కుటుంబానికి కుమారులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో సమద్ నవాబ్ కుమారులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎ మొహసీన్, రజిత రెడ్డి, లయిఖ్, నేహల్, సిరాజ్, శబాన తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోటాపోటీగా ప్రచార హోరు



**వెల్గటూర్,డిసెంబర్11(నినాదం న్యూస్):** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేడెక్కింది. అభ్యర్థులు ఎవరి ప్రచారంలో వారు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు.తమ అనుచర గణం తో ఊరూరా వాడ వాడలా తిరుగుతూ తమ ప్రచారాన్ని హోరెత్తించారు.మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ అభ్యర్థులు వారి ప్రచారాన్ని పోటా పోటీగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో అభ్యర్థుల పోటా పోటీ ప్రచారంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

# బహుజనుల సేవకుడు రవి

### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా దూసుకెళ్తున్న నేత
### కోరపల్లి గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యమని వెల్లడి
### ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం





**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం):** సేవే మార్గంగా ముందుకెళ్తున్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఆయన.. సమాజంలో సేవాభావం పెంపొందేలా.. తమ వంతుగా ప్రజలకు అండదండలిచ్చే పల్లె వారి కుటుంబ సభ్యుడు రవికుమార్ గౌడ్ కోరపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. దశాబ్ద కాలంగా నిత్యం ప్రజా సేవకే అంకితమైన పల్లె కుటుంబం..నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో పనిచేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.పల్లె కనకమ్మ-మొగిలయ్య తనయుడు పల్లె రవికుమార్ గౌడ్ కోరపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ముందుకు సాగుతున్నారు. బహుజనుల సేవకుడిగా తనను నిండు మనసు తో దీవించి .. ఫుట్ బాల్ గుర్తుకు ఓటేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

**'పల్లె' వైపు జనం మొగ్గు**

పల్లె మొగులయ్య కనకమ్మ జ్ఞాపకార్థం పీఎంకే ఫౌండేషన్ స్థాపించిన పల్లె ప్రభాకర్ గౌడ్ గ్రామంలో అనేక నిరుపేద కుటుం బాలకు ఆర్థిక సాయం అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. పల్లె వారసులు గుడి, బడి అనే తేడా లేకుండా గుడి నిర్మాణాలు చేపట్టి బడిలో విద్యా వాలంటీర్ల ఏర్పాటు చేశారు. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందజేస్తూ.. వైద్యానికి డబ్బు లు లేక ఆర్థికంగా బాధపడుతున్న బాధితులకు నెలనెలా పింఛన్లు వారి ఖాతాలో జమచేసి తమ ఉదారతను చాటుకుంటున్నారు. అలాంటి కుటుంబంలో జన్మించిన రవి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో జనం ఆయన వైపే మొగ్గు చూపుతున్నారు. పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సోదరుడు పల్లె రవికుమార్ గౌడ్‌ని ఆదరించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ..వారికి ఆపద వస్తే పిలుపు దూరంలో అందుబాటులో ఉండే పల్లె రవి కుమార్ వంటి జననాయకుడిని తమ గ్రామ ప్రథమ పౌరుడిగా గెలిపించుకుంటామని ఇప్పటికే పలువురు నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. సర్పంచ్‌గా సేవాభావం కలిగిన నాయకుడు ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మండలంలో పోటాపోటీగా ప్రచార హోరు



**వెల్గటూర్,డిసెంబర్11(నినాదం న్యూస్):** మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం వేడెక్కింది.అభ్యర్థులు ఎవరి ప్రచారంలో వారు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు.తమ అనుచర గణం తో ఊరూరా వాడ వాడలా తిరుగుతూ తమ ప్రచారాన్ని హోరెత్తించారు.మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ అభ్యర్థులు వారి ప్రచారాన్ని పోటా పోటీగా నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో అభ్యర్థుల పోటా పోటీ ప్రచారంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది

# వ్యాయామ క్రీడలు ఆరోగ్యానికి ముఖ్యమైనవి

### -ఉపకులపతి ఆచార్య ఉపకులపతి ఉమేశ్ కుమార్



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం):** శాతవాహన విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ వ్యాయామ క్రీడల ఎంపికలు జరిగాయి. ఈ పోటీలు రాజీవ్ గాంధీ ఆరోగ్య విశ్వవిద్యాలయం బెంగళూరులో జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, వ్యాయామ క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, ఎముకలలో బలం పెరుగుతుందని కండరాలు పటిష్టమవుతాయని, గుండె పనితీరు కూడా మెరుగవుతుందని దీనితో విద్యార్థుల ఆత్మ ధైర్యం పెరుగుతుందని దీనివల్ల మానసిక స్థితి పెరుగుతుందని ద్రుఢ నిశ్చయం, అంకిత భావం, క్రమశిక్షణ, సమస్య పరిష్కార గుణం అలవాడతాయని విద్యార్థులు శారీరక, క్రీడా నైపుణ్యాలు పెంచుకొని విజయంతో బహుమతులు గెల్చుకోవచ్చని తెలిపారు. ఆటలన్నింటిలోనూ వ్యాయామ క్రీడలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. ఈ సెలక్షన్ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ పరిధిలోని బాలురు బాలికలకు వ్యాయామ క్రీడలైన 100 మీటర్ల, 200 మీటర్ల, 400 మీటర్ల, 800 మీటర్ల, 1600 మీటర్ల, ఐదు కిలోమీటర్లు, పది కిలోమీటర్ల పరుగులు, జావలిన్ త్రో డిస్కస్ త్రో, లాంగ్ జంప్, షాట్ పుట్ మొదలైన ఎంపికలు జరిగాయి. ఇందులో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునవర్,విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, పీడి విజయకుమార్, వివిధ కళాశాలల వ్యాయామ అధికారులు దినేష్, పర్వీన్, కోచ్ లు అరవింద్, జిలాని వివిధ కళాశాలల వ్యాయామ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మద్యం -డబ్బులు వద్దంటూ వెలసిన ఫ్లెక్సీ




**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం):** మద్యం డబ్బులు మాకు వద్దు. గ్రామ అభివృద్ధి ముఖ్యమంటూ జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.జగ్గయ్య పల్లె గ్రామ సర్పంచిగా రంగమ్మపల్లి వార్డ్ మెంబర్ గా పోటీ చేసే నాయకులు వార్డుకు సంబంధించిన సమస్య, రంగమ్మపల్లిలో భూలక్ష్మి దేవాలయం వద్ద సిసి రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మించాలని ఆ పనులు చేసే వారికే ఓటు వేస్తామంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. పల్లెలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీ పలువురి ఆలోచింప చేయడంతో పాటు అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.

# నాలుగో వసంతంలోకి అన్నపూర్ణ సేవా సమితి



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. 10 సంవత్సరాలు సోమవారం మాత్రమే నిర్వహించే అన్నదానాన్ని గత మూడు సంవత్సరాల నుండి దాతల సహకారంతో నిత్య అన్నదానం చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. నేటికీ మూడు వసంతాలు పూర్తిచేసుకుని నాలుగో వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా సహాయ సహకారాలు అందజేస్తున్న ఆలయ ట్రస్ట్ సభ్యులు కొండూరు వంశస్తులతో పాటు దాతలకు భక్తులకు విశ్వేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఉండాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు విన్నవించుకున్నారు.


# 'తేజస్'లో స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ 2025



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం)** తేజస్, ఐఐటీ, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ నెల 14 ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు తేజస్ అకాడమీ లో స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ 2025 పేరిట నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు స్కాలర్షిప్ టెస్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగ తేజస్ ఐఐటీ, నీట్ అకాడమీ చైర్మన్ . సతీష్ రావ్ తెలియజేశారు. స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ -2025 లో పాల్గొని మెరిట్ సాధించిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా 10శాతం నుండి 50శాతం వరకు ట్యూషన్ ఫీ లో రాయితి ఇస్తామని తెలియజేయడం జరిగింది. తేజస్ అకాడమీ గత 15 సంవత్సరాలుగా 2000 కి పైగా డిఫెన్స్ ఉద్యోగాలు సాధించడం జరిగింది. రాబోయే రోజుల్లో తేజస్ ఆకాడమీ విద్యార్థులు ఐఐటీ, నీట్ లలో ర్యాంకులు సాధించాలని ,ఇన్ఫినిటీ లెర్న్ బై శ్రీ చైతన్య 2026-27 నుండి ప్రోగ్రామ్ ప్రారంబించడం జరుగుతుంది. కావున విద్యార్థిని, విద్యార్థులు స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొని ఫీజులలో రాయితీలు పొందాలని మంచి ర్యాంకులు సాధించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ సి హెచ్.సతీష్ రావు, ప్రిన్సిపల్ జి. కిషన్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పలుగొన్నారు మరిన్ని వివరాలకు 8106310960, 8106366661, 9849466661 నెంబర్ లని సంప్రదించాలని తెలియజేశారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు పుప్పాల రాజారాం

### ఎన్నిక ఏదైనా గెలుపు ఆయన సొంతం
### సైదాబాద్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు
### మరోసారి అవకాశం ఇవ్వండి
### అభివృద్ధి చేస్తా
### ప్రచారంలో దూసుకెళ్తున్న రాజారాం



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం) :** నిస్వార్ధంగా సేవ చేయడం ఆయన నైజం జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా బరిలో నిలుచున్న పుప్పాల రాజారామ్ మరొకసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నానని గడప గడప కు తిరుగుతూ తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో సైదాబాద్ గ్రామ సర్పంచిగా పుప్పాల శైలజ రాజారాం గ్రామానికి నిస్వార్థంగా సేవలు అందించారు. గతంలో రాజారం భార్య సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసి గ్రామస్తుల ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. నిరుపేదలకు నివేషణ స్థలా లు తెప్పించడంలో సఫలీకృతులయ్యారు. ఈ సారి సైదాబాద్ గ్రామపం చాయతీ జనరల్ కేటగిరీకి కేటాయించ గా పుప్పాల రాజారాం సర్పంచ్ అభ్యర్థి గా బరిలో ఉన్నారు. గతం లో చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ మరొక సారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని గతంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేస్తానని నాయకుడి గా కాకుండా సేవ కుడిగా గ్రామానికి సేవలు అందిస్తానని తెలిపారు. గతంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా మురికి కాలువలు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో గ్రామాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఒకసారి అవకాశం కల్పించి ఆశీర్వదించండి మీకు సేవకుడిలా పని చేస్తూ మీకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని తెలిపారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సైదాబాద్ గ్రామ పెద్దలకు ఆడపడుచులకు యువతీ యువకులను ఆయన కోరారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కచ్చితంగా ప్రజాపాలన చేస్తానని తెలిపారు.

# బిజెపి సర్పంచ్‌లను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం):** మొదటి విడుత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వం లో బలపరిచిన బీజేపి సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించిన ప్రజలకు బీజేపి నాయకులు కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ లో గురువారం పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ.మొదటి దశ ఎన్నికల్లో అధిక స్థానాల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ద్వారానే గ్రామాల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ప్రజలు భారత జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఆధరించి భారీ మెజారిటీతో గెలిపించడం శుభ సూచకం అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమనే బరోసాతో ప్రజలు బీజేపీ సర్పంచులను గెలిపించడం జరగిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను గెలిపించిన ప్రజలకు వారిని బలపరిచి మద్దతు తెలిపిన బీజేపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంతం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం):** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన సి సి టి వి ల ద్వారా పరిస్థితులను పర్యవేక్షించారు.సమస్యత్మక పోలింగ్ కేంద్రాలలో జిల్లా యంత్రాంగం వెబ్ కాస్టింగ్ విధానాన్ని ఏర్పాటు చేసింది. ముందే గుర్తించిన పోలింగ్ కేంద్రాలన్నిటిలో వెబ్ క్యాస్టింగ్ తో పాటు ,అవసరమైన చోట సూక్ష్మ పరిశీలకులను సైతం నియమించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అయిన వెంటనే పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని సీసీటీవీ కెమెరా ల ద్వారా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలలో పరిస్థితిలను గమనించారు. ఇందుకుగాను ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో పరిస్థితులను పరిశీలిస్తూ



జిల్లా కలెక్టర్ కు, గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలతరాలు కొర్ర లక్ష్మికి తెలియజేశారు. జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ లు సైతం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలలో పరిస్థితిలను గమనించిన అనంతరం సంబంధిత ఆర్టీవో ల ద్వారా ఆరోలకు తగు సూచనలను,సలహాలను అందజేశారు. జెడ్పీసీఈఓ శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకుముందు జిల్లా సాధారణ పరిశీలకురాలు కోర్రా లక్ష్మి నార్కెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఓటర్లు ఓటు వేసేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడింగ్, ఇతర సౌకర్యాలు, 100 మీటర్ల పరిధిలో పాటించవలసిన నియమాలు, తదితర అన్నింటిని గమనించారు.

# హామీలు నేరవర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ డిసెంబర్ 11 (నినాదం):** హామీలు నేరవర్చని చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో మీ ఓటుతో బుద్ధి చెప్పాలి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నలమొతు భాస్కరరావు అన్నారు గురువారంమిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో వివిధ గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి, ఈ స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ల అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన అమలు కానీ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా సక్రమంగా నెరవేర్చలేదని అన్నారు.. ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ వారికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదని చెప్పారు.. కావున పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఏ, డిఎ చెల్లింపులో అసంబద్ధ జీవోను ఉపసంహరించుకోవాలి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్11(నినాదం) :** తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న 2వ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు చెల్లించే టీఏ/డిఎ రెమ్యునరేషన్ చెల్లించే విషయంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తీసుకవచ్చిన జీవో అసంబద్ధంగా వున్నదని అట్టి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.గురువారం మిర్యాలగూడలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద స్టేజ్ టూ లతో కలిసి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించే టిఏ/ డిఎ రెమ్యునరేషన్ విషయంలో గత 7 సంవత్సరాల కిందట అమలు పరచిన విధానాన్ని అమలు పర్చకపోగా స్టేజ్- 1స్టేజ్, స్టేజ్-2గా పనిచేస్తున్న గజ్జెటెడ్ ప్రధానోపాధ్యాయులు,సీనియర్ ఉపాధ్యాయులకు రోజు 200 రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.8రోజుల ఎన్నికల నిర్వహణ,3రోజుల ట్రైనింగ్ కు కలిపి 2200నుండి 3000 చెల్లిస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం వారి వేతనాల ఆధారంగా 1000రూపాయలతో పాటు డీఏ,టీఏ కలిసి రోజు 1500 ఇవ్వాల్సి వున్నదని చెప్పారు. ఏక మొత్తం పేరుతో రోజు 200 నుండి 300 రూపాయలు ఇస్తామనడం సరైంది కాదన్నారు. ఎన్నికల కమిషన్ గతంలో ఇచ్చిన నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు వారి వేతన బేసిక్ ఆధారంగా టిఏ/డిఎ చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస అవగాహన లేకుండా పంచాయతీ రాజ్ అధికార్లు జీవో తీసుకువచ్చారని పిఓలకంటే స్టేజి1,స్టేజ్2 అధికారులకు తక్కువ ఇవ్వడం అవగాహన రాహిత్యమన్నారు. టిఏ/డిఏల చెల్లింపుల విషయంలో పంచాయతి అధికారులు తీసుకొచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. నిబంధనల ప్రకారం వారు సర్వీస్, హెూదా ఆధారంగా డిఏ/డిఏ చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు.

## నేడు ఇల్లంతకుంటలో ఈటెల ఎన్నికల ప్రచారం



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం):** స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నేత ఈటెల రాజేందర్ స్థానిక బిజెపి నేతలతో కలిసి ప్రచారం నిర్వహిం చనున్నట్లు ఈటల కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలంలో ఉదయం 10:00 నుండి ప్రచారం ప్రారంభిస్తారని మొదట కనగర్తి లక్ష్మాజి పల్లి వాగుడు రామన్న పల్లె సిలిసేడు మర్రివానిపల్లి సీతంపేట బూజునూరు రాచపల్లి టేకుర్తి గడ్డివానిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు స్థానిక ప్రజాప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఊరు రమ్మంటోంది.. ఓటు వేయమంటుంది...

## నేను ఒక్కడినే వేయకపోతే ఏమవుతుందో లే అనుకోవద్దు

## నిలబడ్డ అభ్యర్థులు నచ్చకుంటే 'నోటా' ఉందిగా..

**కోదాడ (నినాదం):** దసరా వచ్చిందంటే.. రెక్కలు కట్టుకొని సొంతూళ్లో వాలిపోతాం. సంక్రాంతి ఇంకా నెల ఉందనగానే పుట్టిన పల్లెకు పోవడానికి ముందే టికెట్లు బుక్ చేసుకుంటాం. ఏడాదిలో వచ్చే అనేక వేడుకలు, శుభకార్యాలకు గ్రామానికి వస్తాం. బంధువులను పలకరించి.. అయినవాళ్లతో హాయిగా గడిపి మళ్లీ వెళ్లిపోతాం. మరి ఈనెల 14 న కోదాడ నియోజకవర్గంలోని మీ మీ జన్మస్థలాల్లో గొప్ప కార్యం జరగబోతోంది. దానికి అందరూ తప్పకుండా రావాలని ఊరు పిలుస్తోంది. ఓటు తలస్తోంది. అదే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వజ్రాయుధం. మిగతా సంబురాల్లాగానే దీనికి తప్పకుండా వచ్చి ఓటేసి సొంత గడ్డపై ఒకరోజు హాయిగా సేదదీరి వెళ్లాలని కోరుతోంది. ఓటేసి పొమ్మంటోంది. ఓటేసి వెళ్తే ప్రజా స్వామ్య యజ్ఞంలో పాలుపంచుకున్న తృప్తి ఉం టుంది. నాకెందుకులే అనుకోవద్దు. నీ ఒక్క ఓటే గెలుపోటములను నిర్ణయించొచ్చు. కీలకంగా మారొచ్చు. మీరు ఎన్నుకున్న వ్యక్తి వల్ల ఊరు బాగు పడిందంటే అభివద్ధిలో మీ భాగస్వామ్యం ఉన్నట్టేగా....



# పోల్కేపాడు సర్పంచ్‌గా నక్క బంగారయ్య గెలుపు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 11 (నినాదం):** పోల్కేపహాడ్ సర్పంచిగా నక్క బంగారయ్య గెలుపొందారు. గురువారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం పొల్కేపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి నక్క బంగారయ్య 134 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి మునీంద్ర కు 855 ఓట్లు రాగా, నక్క బంగారయ్య కు 989 ఓట్లు వచ్చాయి. 134 ఓట్ల మెజార్టీతో నక్క బంగారయ్య గెలుపొందారు. ఇద్దరి మధ్య రసవతరంగా ఎన్నిక జరిగింది. నక్క బంగారయ్య సర్పంచిగా గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో తన అనుచరులు డోలు వాయిద్యాలతో గ్రామంలో భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.



# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా...

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా శైలజ నాగరాజు



**కోదాడ/అనంతగిరి(నినాదం):** వసంతాపురం గ్రామ పంచాయతీ ప్రజలందరూ నిత్యం అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని తనను సర్పంచ్ గా పని చేసేందుకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాను అని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య శైలజ తెలిపారు... ఈ మేరకు గురువారం గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.తన కత్తెర గుర్తును చూయిస్తూ ఓటు వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు. అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామంలో మౌలిక వసతుల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల విస్తరణ వంటి అంశాలను పరిష్కరిస్తానన్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే నా ప్రాధాన్య లక్ష్యం అన్నారు. గ్రామంలో మెరుగైన మౌలిక వసతులు, మహిళల సాధికారత, యువత అభివృద్ధి వైపు పనిచేస్తా అని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామస్థులు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం, మహిళా నాయకులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమని చెబుతూ, ఎన్నికల్లో మంచి వాతావరణం నెలకొన్నట్లు పేర్కొన్నారు.

# ప్రపంచకప్ 2027నకు ముందే..

# కింగ్ కోహ్లీ దూకుడు..?

మిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో రాణించాడు. రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో 102 పరుగులు చేయడం ద్వారా తన అంతర్జాతీయ కెరీర్‌లో 84వ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అయితే, సచిన్ టెండూల్కర్ 100 సెంచరీల రికార్డును సమం చేయడానికి కోహ్లీకి ఇంకా 16 సెంచరీలు అవసరం.కానీ, 2027 ప్రపంచ కప్‌కు ముందు టీమిండియా ఆడబోయే మ్యాచ్‌ల సంఖ్య చూస్తే, ఈ రికార్డును చేరుకోవడం కోహ్లీకి పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది.ప్రస్తుత సమాచారం ప్రకారం, 2027 వన్డే ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టుకు కేవలం 18 వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. 2025 సంవత్సరంలో టీమిండియాకు ఇక వన్డే మ్యాచ్‌లు లేవు. అంటే, తదుపరి వన్డే మ్యాచ్‌ల కోసం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2026 వరకు వేచి చూడాల్సిందే. ఈ 18 మ్యాచ్‌లలో 16 సెంచరీలు చేయడం విరాట్ కోహ్లీకి దాదాపు అసాధ్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచ కప్‌లో భారత జట్టు కనీసం 10 మ్యాచ్‌లు ఆడినా, మొత్తంగా కోహ్లీకి సుమారు 28 ఇన్నింగ్స్‌లు మాత్రమే దొరుకుతాయి. ఈ పరిమిత అవకాశాల్లో 16 సెంచరీలు సాధించడం అత్యంత కష్టమైన పని.



# పోలే చిన్న రామ్‌కిషన్ మృతి చాలా బాధాకరం



**చింతపల్లి, డిసెంబర్ 11(నినాదం):** మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ యువజన నాయకులు పోలే చిన్న రామ్ కిషన్ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం వింజమూరు గ్రామంలో చిన్న రామ్ కిషన్ మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, మండల నాయకులు దండేకర్ ప్రసాద్, అరెకంటి జంగయ్య, దండేకర్ మోహన్,బాల్ సింగ్, అరెకంటి మురళి,చందర్, కల్యాణ్, శంకర్ పాల్గొన్నారు.

# పరిపాలన వ్యవస్థ, పోలీస్ శాఖల్లో..

# అవినీతి అరికట్టాలంటే!?

## అవినీతి రహిత పాలన దిశగా అధికారుల బదిలీలు కీలకం!

## సంస్కరణల దిశగా ప్రభుత్వ అడుగులు ఎక్కడ?

**పరిపాలనలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం వల్లే అవినీతి పేరుకుపోతోందని, ఈ వ్యవస్థాగత లోపాన్ని సరిచేయడానికి అధికారులు, సిబ్బందిని ఎప్పటికప్పుడు బదిలీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాలనా నిపుణులు బలంగా సూచిస్తున్నారు. అధికారులు ఒకే చోట ఎక్కువ కాలం పనిచేయడం వలన స్థానిక రాజకీయ శక్తులకు, పరిస్థితులకు అలవాటుపడడమే కాక, అటు ప్రజాప్రతినిధులు, ఇటు కొన్ని వర్గాల ప్రజలతో బలమైన అనైతిక సంబంధాలు ఏర్పడతాయి. ఈ బలపడిన సంబంధాలే అవినీతి పెరగడానికి, వ్యవస్థ పట్ల విశ్వాసం సన్నగిల్లడానికి ప్రధాన కారణం అవుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.**



**రాజకీయ బంధాలతో పెరుగుతున్న అవినీతి**

విశ్లేషకుల అంచనా ప్రకారం, జిల్లా పరిపాలనా అధికారులు ఎక్కువ కాలం పదవిలో కొనసాగడం వలన స్థానిక ప్రజా ప్రతినిధులతో వారి స్నేహ సంబంధాలు మరింత పెరిగి, అవినీతికి అధిక ఆస్కారం ఏర్పడుతుంది. పాలన నిబద్ధతతో కాకుండా, వ్యక్తిగత బంధాలు, ప్రయోజనాల చుట్టూ తిరగడం మొదలవుతుంది. అందుకే, అవినీతి రహిత పాలన అందించాలంటే, ఎప్పటికప్పుడు అధికారులను మార్పులు చేర్పులు చేస్తూ ఉండడమే అవినీతిని అరికట్టే విధంగా ముందుకు వెళ్లే ఏకైక మార్గంగా నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ బదిలీల ప్రక్రియ ద్వారా అధికారులలో ఒక విధమైన నిరంతర చలనం ఏర్పడి, స్థానికంగా పట్టు సాధించడానికి అవకాశం లభించదు.

ముఖ్యంగా, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న లేదా అవినీతికి పాల్పడినట్లు పేరుపొందిన అధికా రులను వెంటనే స్థాన చలనం చేయాల్సిన అవసరం ఉంది. ఇలా చేయనప్పుడు, ఆయా అధికారుల "సేతు వాటికం" (పట్టు/ప్రభావం) పెరిగిపోయి, నిస్సహాయులైన, అమాయక ప్రజల పనులు సకాలంలో జరగకుండా అడ్డుపడుతున్నాయని, తద్వారా సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శలు ఉన్నాయి.

**స్థానిక సంస్థల ఎన్నికలలో కమీషన్ నిబంధనల ఉల్లంఘన**

అవినీతి నివారణకు బదిలీలు ఎంత కీలకమో, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కూడా అదే స్థాయిలో అధికారులు మార్పు అవసరం. కానీ, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎన్నికల కమీషన్ అధికారులు, సిబ్బందిని బదిలీ చేయాలనే కీలక నియమాన్ని ఈసారి పాటించకపోవడంపై రాజకీయ విశ్లేషకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంగా, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే, దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తున్న అధికారులను మార్చడం అనేది ఎన్నికల కమిషన్ పాటించే నియమం. ఆ నియమాన్ని ఉల్లంఘించడం వల్ల, స్థానిక అధికారులు గతంలో ఏర్పరచుకున్న రాజకీయ సంబంధాలకు అనుగుణంగా వ్యవహరించి, పాలకపక్షం లేదా ప్రభావశీలురైన నాయకులకు అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీని వల్ల ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించే ప్రమాదం ఉందని, ఈ ఎన్నికలు అవినీతికి, అక్రమాలకు అడ్డగోడగా మారే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

**పరిపాలనా సంస్కరణలే ఏకైక మార్గం**

అవినీతిని కేవలం రెవెన్యూ లేదా పరిపాలనా శాఖలకే పరిమితం చేయకుండా, అన్ని కీలక వ్యవస్థలలో సంస్కరణలు చేపట్టాలని నిపుణులు కోరుతున్నారు. పరిపాలనా అధికారులతో పాటు, జిల్లా ఎస్పీలను నిర్ణీత వ్యవధిలో మార్పు చేయడం ద్వారా పోలీస్ శాఖలో కూడా అవినీతిని గణనీయంగా తగ్గించవచ్చని చెబుతున్నారు. అదేవిధంగా, రెవెన్యూ వ్యవస్థ, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, పురపాలక శాఖ వంటి ప్రజలతో నిరంతరం సంబంధం ఉండే అన్ని శాఖలలోనూ కాలానుగుణంగా అధికారులను బదిలీ చేయడం ద్వారా అవినీతిని పూర్తిగా అరికట్టే అవకాశం ఉంటుంది. అవినీతి రహిత పరిపాలన సాధ్యం కావాలంటే కేవలం అధికారుల బదిలీలు మాత్రమే సరిపోవు. బదిలీ విధానంతో పాటు, పాలనలో జవాబుదారీతనం పెంచడం, అన్ని రకాల సేవల్లో సాంకేతికత వినియోగాన్ని తప్పనిసరి చేయడం, తద్వారా మానవ జోక్యాన్ని తగ్గించడం కీలకం. అలాగే, విజిలెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అవినీతికి పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. పరిపాలనలో ఈ నిరంతర సంస్కరణలు మాత్రమే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి, అవినీతి రహిత సమాజ స్థాపనకు మార్గం వేయగలవని నిపుణులు గట్టిగా అభిప్రాయపడుతున్నారు.




– వెంకగారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# సామాజిక మార్పుకు ప్రేరణనిచ్చిన మానవతావాధి ముల్క్ రాజ్ ఆనంద్

(డిసెంబర్ 12 ముల్క్ రాజ్ ఆనంద్ జయంతి సందర్భంగా..)

ముల్క్ రాజ్ ఆనంద్ (1905-2004) భారతీయ ఆంగ్ల సాహిత్యంలో ఒక ప్రముఖ రచయిత. సామాజిక మార్పుకు ప్రేరణనిచ్చిన మానవతావాది. ఆయన రచనలు సామాజిక అసమానతలు, కుల వ్యవస్థ, పేదల జీవనశైలి వంటి సమస్యలను ప్రతిబింబిస్తూ భారతీయ సమాజాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవడానికి దోహద పడ్డాయి.



**జీవిత విశేషాలు**

ముల్క్ రాజ్ ఆనంద్ 1905 డిసెంబర్ 12న పెషావర్ సమీపంలోని ఖసూర్ గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి రైల్వే కార్మికుడు, తల్లి సంప్రదాయ మహిళ. ఈ సామాజిక వాతావరణంలో పెరిగిన ఆనంద్, చిన్నతనం నుంచే కుల వివక్ష, అలాగే సామాజిక అసమానతలను దగ్గరగా చూసారు. ఆనంద్ లాహోర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నారు. తర్వాత యూరోపుకు వెళ్లి కెంబ్రిడ్జ్ యూనివర్సిటీలో తత్వశాస్త్రంలో పట్టభద్రు దయ్యారు. ఆయన డాక్టరేట్‌ను లండన్ యూనివర్సిటీలో పొందారు. ఆ సమయంలోనే ఆయన మహాత్మా గాంధీ, ఇతర సంఘసంస్కర్తల ఆలోచనలతో ప్రభావితమయ్యారు.

**సాహిత్య ప్రస్థానం**

ముల్క్ రాజ్ ఆనంద్ 1930వ దశకంలో సాహిత్య రంగంలోకి ప్రవేశించారు. ఆయన రచనల ప్రధాన లక్ష్యం సామాజిక అసమానతలపై దృష్టి సారించడం. ఆనాటి భారతీయ సమాజంలో నాటి పరిస్థితులను ప్రతిబింబించడంలో ఆయన రచనలు ముందుంటాయి.

**ప్రసిద్ధ రచనలు**

ఆనంద్ అనేక నవలలు, చిన్న కథలు, వ్యాసాలు రాశారు. వాటిలో ప్రధానమైనవి.

1. Untouchable (1935):
ఈ నవలలో బఖా అనే దళిత యువకుడి జీవితాన్ని హృదయ విదారకంగా చిత్రించారు. కుల వివక్షను, దాని ప్రభావాన్ని నిశితంగా ఆవిష్కరించారు.

2. Coolie (1936):
రైల్వే కూలీల జీవిత సంగ్రామాలను, ఆర్థిక అసమానతలను ఈ నవల ద్వారా వివరించారు.

3. The Village Trilogy (1939-42):
The Village, Across the Black Waters, The Sword and the Sickle నవలల ద్వారా గ్రామీణ భారతీయుల జీవితాలను, స్వాతంత్ర్యోద్యమంలో వారి పాత్రను వివరించారు.

4. The Private Life of an Indian Prince (1953): ఈ నవల భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత రాజ వంశాలకు సంబంధించిన సంక్షోభాలను విశ్లేషిస్తుంది.

**రచనా శైలి**

ఆనంద్ రచనా శైలి భారతీయ భాషల శబ్దాలను ఆంగ్లంలో నిక్షిప్తం చేయడం ద్వారా ప్రత్యేకంగా ఉంటుంది. ఆయన భాష నేరుగా, బలంగా ఉంటుంది. భారతీయ ఆచారాలు, మాటలు, జీవిత శైలిని ఆంగ్ల భాషలో ప్రతిబింబించే ప్రయత్నం చేశారు.

**ఆనంద్ రచనల ముఖ్యాంశాలు**

**సామాజిక అవగాహన:**
కుల వివక్ష, పేదరికం, మరియు దళితుల హక్కుల కోసం పోరాటం ప్రధాన అంశాలు.

**మానవతా విలువలు:**
మానవతా భావాలతో నిండిన ఆనంద్ రచనలు సాంఘిక సంస్కరణకు ప్రేరణగా నిలుస్తాయి.

**సాహిత్య మార్గదర్శనం:**
ఆయన రచనలు భారతీయ ఆంగ్ల సాహిత్యాన్ని అంతర్జాతీయ వేదికపై నిలిపాయి.

**రచనలు స్ఫూర్తిదాయకం**

ముల్క్ రాజ్ ఆనంద్ 2004 సెప్టెంబర్ 28న మరణించారు. ఆయన రచనలు ఇప్పటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. ముల్క్ రాజ్ ఆనంద్ భారతీయ సాహిత్య చరిత్రలో ఒక శాశ్వత స్థానాన్ని సంపాదించారు. ఆయన రచనలు భారతీయ సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, అందులో మార్పు తీసుకు రావడానికి పునాది వేశాయి. ఆయన మానవతా విలువలతో నిండిన రచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచి పోతాయి.

– రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

## సుందిళ్లలో తొలి ఓటుతో

# ఆదర్శంగా నిలిచిన చీమల మానస



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** సుందిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో చీమల మానస మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించారు. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు అని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీతో ఓటు వేయాలని ఆమె గ్రామస్తులకు సందేశమిచ్చారు. గ్రామ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే నాయకులను ఎన్నుకునే బాధ్యత ప్రతి ఓటరిపైన ఉందని మానస పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులకు వేగం

# లక్ష్మీనగర్ పర్యవేక్షణలో మనాలి ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** గోదావరిఖని లక్ష్మీనగర్ లో అభివృద్ధిని మరింత దగ్గరగా తనిఖీ చేసేందుకు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్, ఆదేశాలపై సతీమణి మనాలి ఠాకూర్ గురువారం ప్రాంతాన్ని సందర్శించారు. ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, స్థానిక వసతుల అభివృద్ధిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి లైటింగ్ సహా జరుగుతున్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు. మనాలి ఠాకూర్ పర్యటనతో స్థానికులలో ఉత్సాహం నెలకొంది. లక్ష్మీనగర్ రూపురేఖలు వేగంగా మారుతున్నాయనీ, అభివృద్ధి పనులు నాణ్యతతో సాగుతున్నాయని ప్రజలు పేర్కొన్నారు. తమ ప్రాంతం ఇలా అందంగా మారడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు బాగు చేయండి సార్!

### -పాలకులారా జరా మమ్మల్ని పట్టించుకోండి!

### -రోడ్ల దుస్థితిపై కాలనీవాసుల ఆగ్రహం




**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** గోదావరిఖని లోని ఫైవ్ ఇన్‌క్లైన్, విటల్‌నగర్ మధ్య రహదారి గుంతలతో నిండిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు గురువారం రోడ్డుపైనే కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. "పాలకులారా% జరా మమ్మల్ని పట్టించుకోండి. రోడ్డు బాగు చేయండి సార్!" అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కాలనీవాసులు మాట్లాడుతూరోడ్డుపై ఏర్పడ్డ గుంతల కారణంగా వాహనదారులు తరచూ జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులు కోరారు. ఈ నిరసనలో కటుక్ ప్రవీణ్, సంధ్యారాణి, ఉదయ్, జయమ్మ, మేరు లింగయ్య, కప్పల శ్రీనివాస్, శ్రీకాంత్, ఐలయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిర్విఘ్నంగా శాంతియుతంగా సాగాలి

### -కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 11.(నినాదం):** జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు సూచించారు. గురువారం కలెక్టర్ మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, వరుసలో నిల్చొని ఓటు వేయడానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి అందిస్తున్న సౌకర్యా లు తగిన విధంగా ఉన్నాయా అని తెలుసుకున్నారు. దివ్యాంగులకు వీల్‌చైర్ సదుపాయం అందుబాటులో ఉందా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. పోలింగ్ బూత్‌లను ఒక్కొటిగా పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతున్నదో లేదో ఆరాతీశారు. ఫారమ్‌లు, రికార్డులు, ఓటింగ్ వివరాలు రియల్ టైమ్‌లో నమోదు చేసి పై అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటింగ్ ముగిసిన వెంటనే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించి ఫలితాలను వెంటనే ప్రకటించాల్సిందిగా ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యేంత వరకూ పటిష్ట బందోబస్తు కొనసాగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. సహాయ కేంద్రం, వైద్య శిబిరాలను పరిశీలించిన కలెక్టర్, జిల్లాలో ప్రతి అర్హుడూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్‌చైర్లు, త్రాగునీరు, టెంట్లు, విశ్రాంతి సదుపాయాలు వంటి అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించామని వివరించారు. ప్రజలు అందరూ తప్పకుండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 21న జాతీయ లోక్ అదాలత్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం):** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సూచించారు. తొలుత ఈ నెల13న నిర్వహించాల్సిన లోక్ అదాలత్‌ను పంచాయతీ ఎన్నికల దృష్ట్యా 21వ తేదీకి మార్చినట్లు ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వెహికిల్స్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కేసులు మరియు కుటుంబ తగాదాలతో సహా అనేక రకాల కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించారు. కక్షిదారులు ఈ ఉచిత న్యాయ పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకుని, కోర్టు వెలుపల తమ కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి కోరారు. ఈ ప్రక్రియ ద్వారా ఒకసారి రాజీ చేసుకున్న కేసులపై అపీల్, రివిజన్ వంటివి ఉండవని, తద్వారా సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కాగా, ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని సంస్థ కార్యదర్శి వి.భవాని తెలిపారు. కోర్టు పరిధిలో లేనీ ఫిర్యాదుదారులు సైతం ఈ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవచ్చని, దీని కోసం వారు నేరుగా హాజరు కానవసరం లేకుండా వాట్సాప్ కాల్ ద్వారా తమ అంగీకారాన్ని తెలియజేసి కేసులను ముగించుకునే సౌలభ్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. తమ కేసు రాజీ పడదగినదా కాదా అనే సమాచారం కోసం, అలాగే న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారు అర్హత ఉంటే కోర్టు తరపున ఉచిత న్యాయ సహాయం పొందడానికి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని న్యాయమూర్తులు ప్రజలను కోరారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ భవాణి, జిల్లా అదనపు మరియు పోక్సో న్యాయమూర్తి కుంచం స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజులతో కలిసి ఆవిష్కరించారు.

## ఎన్నికల ప్రచారంలో

# పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్



ధర్మారం డిసెంబర్ 12 (నినాదం) మండలంలోని ఖిలావనపర్తి, దొంగతుర్తి, పైడిచింతలపల్లి, కనాంపల్లి, నరసింహుల పల్లె గ్రామాల్లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు మంత్రి గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతులకు రైతుబంధు %-% రైతు భీమా పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందుతోందని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపేందుకు కట్టుబడి ఉన్నామని, అందుకోసం అధికార పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొడాలి హనుమాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం ఇద్దరి జీవితాల్లో వెలుగు

### నేత్రదానం ఓ మహోన్నత సేవ



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** గోదావరిఖని కళ్యాణ్ నగర్‌కు చెందిన గుల్బం సత్యనారాయణ (67) గత నెల 30న మృతిచెందగా, కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన స్మరణార్థం నేత్రదాత సంస్మరణ సభ నిర్వహించారు. సభలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడి శ్రీధర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు నేత్రదాత కుటుంబ సభ్యులకు నేత్రదాన అభినందన పత్రం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నేత్రదానంపై ప్రజల్లో ఇంకా ఉన్న అపోహలను తొలగించుకోవాలన్నారు. మరణానంతరం నేత్రాలను దానం చేస్తే చీకటిలో ఉన్న ఇద్దరు అంధులకు వెలుగు ప్రసాదించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం ఈ మహోన్నత సేవపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుమారులు సతీష్, రమేష్, సురేష్, నరేష్, కుటుంబ సభ్యులు, బంధువులు, పలు ప్రొడక్ట్ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో

# మనాలి ఠాకూర్ పర్యటన

### -ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే సతీమణి



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** రామగుండం కార్పొరేషన్ లోని 33వ డివిజన్ లో రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, మహిళలను ఆమె కలుసుకున్నారు. కాలనీల్లోని సమస్యలు, ప్రజల అభ్యర్థనలు, మౌలిక వసతుల లోపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజ్ ఇబ్బందులు వంటి అంశాలను ప్రజలు ముందుకు తెచ్చారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న మనాలి ఠాకూర్, వాటిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన చికిత్సలు

### ల్యాప్రోస్కోపిక్ ద్వారా సర్జికల్ ఆపరేషన్..



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం): జిల్లా కేంద్రంలోని తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన వ,33 సం,రాల మహిళలకు గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ ఆమెను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని చేరింది. డా సాయి ప్రసాద్ జనరల్ సర్జన్ అ మహిళకు అన్ని రకాల పరీక్షలు చేయించారు. స్కానింగ్ రిపోర్ట్లో ఈమెకు అపెండెక్స్ అని తేలింది. వెంటనే వైద్య బృందం ల్యాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీ ఆపరేషన్ చేశారు. ఇందులో భాగంగా కూనారం కు చెందిన యువకుడు వ,21 సం,రాల అను అతనికి గత 2, సం,లుగా కుడి వైపు కడుపులో తీవ్రమైన నొప్పి తో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. ఇతనికి కూడా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డా. సాయిప్రసాద్ సూచనల మేరకు అన్ని రకాల పరీక్షలు చేసుకోగా, గ్లాడ్ బ్లాడర్ లో రాళ్లు స్కానింగ్ రిపోర్టులో తేలింది. వెంటనే స్పందించిన వైద్య బృందం లాప్రోస్కోపిక్ ద్వారా ల్యాప్ కోలాసిస్టెక్టమీ సర్జరీ చేశారు. సర్జరీ చేసిన వైద్య బృందం డా. సాయి ప్రసాద్, డా. విష్ణు చంద్రిక, డా. శ్రీకాంత్, డా. రామం, డా. స్వాతి, రేడియాలజీ వైద్యులు డా. సుప్రియ, డా. సంధ్యారాణి లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయుచున్నామని తెలిపారు. ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సుందిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికలో

# నరేంద్ర రెడ్డి ఘన విజయం

### -87.73 శాతం పోలింగ్



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** సుందిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. మొత్తం 2,985 ఓట్లలో 2,619 ఓట్లు పోల్కి, 87.73 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి 9 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, ప్రతి ఓటు కోసం హెూరాహెూరి పోరు సాగింది. చివరకు ముస్కుల నరేంద్ర రెడ్డి తన ప్రత్యర్థులపై 376 ఓట్లతో ఆధిక్యత చూపించి ప్రజల విశ్వాసానికి ప్రతిఫలంగా ఘన విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో జనవిజయోత్సవం ప్రారంభమైంది. స్థానికులు, కుటుంబసభ్యులు నరేంద్ర రెడ్డిని ఆహ్వానించి, అభినందనలు తెలియజేశారు.

## వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించిన

# కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** గ్రామపంచాయతీ తొలి విడత పోలింగ్‌ను పరిశీలించడానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గుంజపడుగు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్, ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలిని స్వయంగా పలకరించి ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఏ బూత్‌లో ఓటు వేయాలో సూచిస్తూ, అవసరమైతే పోలీసు సిబ్బంది సహాయం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతియుత వాతావరణం కోసం కట్టుదిట్టమైన బందోబస్తు అమలు చేసినట్లు అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు.

# ముస్త్యాల ఘన విజయం



### -అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### -మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 11.(నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సామాన్య ప్రతి పౌరుడికి అందాలంటే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సర్సాపూర్ (జి) మండలం కుస్లి, కుస్లి తండా గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని, ఇంకా గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నాటి నుంచి మహాలక్ష్మి పథకం అమలు, చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం, రాజీవ్ యువవికాసం, పంట రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లు, ఉచిత విద్యుత్, రైతు బీమా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు నేస్తం, రైతు సంక్షేమ కమిషన్ ఏర్పాటు, సన్నబియ్యం తదితర పథకాలు అమలు చేస్తుందని తెలిపారు

## ఎన్నికల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ అభిలాష



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 11.(నినాదం):** గురువారం సాయంత్రం లక్ష్మణచందా మండలం వడ్యాల్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన సర్పంచ్, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఓటర్లు, పోలైన ఓట్లు, అందులో చెల్లిన ఓట్లు, చెల్లని ఓట్లు, నోటా ఓట్ల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ మొత్తాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో

# సుంకరి మహేష్‌కు స్పష్టమైన ఆధిక్యం



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** పెద్దపల్లి జిల్లా ముస్త్యాల గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ఉత్కంఠతో సాగాయి. ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు గ్రామం మొత్తం ఎన్నికల హెూరాహెూరీతో కళకళలాడింది. మొత్తం 1,267 ఓట్లలో 1,103 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవడంతో 87 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి గ్రామ ఎన్నికలు విపరీతమైన ఆసక్తిని రేకెత్తించాయి. 12 వార్డుల పరిధిలో సర్పంచ్ అభ్యర్థులు 6 మంది అభ్యర్థులు బరిలో దిగడంతో గ్రామ రాజకీయాలు రోజంతా ఉత్కంఠభరితంగా మారాయి. ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కనిపించగా పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద క్యూలు కనిపించాయి. ఫలితాలు వచ్చేసరికి వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఓట్ల లెక్కింపులో ప్రారంభం నుంచే ఆధిక్యం సాధించిన మహేశ్ చివరి వరకు అదే జోరు కొనసాగించి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. విజయం తెలిసిన వెంటనే అనుచరులు, గ్రామస్థులు భారీగా చేరుకుని పూలదండలు వేసి సంబరాల్లో మునిగిపోయారు.

## మొదటి విడుత ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 11.(నినాదం):** మొదటి విడత పంచాయతీ ఎన్నికలు ప్రారంభమైన నేపథ్యంలో, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసులు అమలు చేస్తున్న నిఘా చర్యలు, ఓటర్ల రాకపోకల పరిస్థితిపై ఎస్పీ వివరంగా సమీక్ష నిర్వహించారు. అవసరమైన చోట అదనపు బందోబస్తు, స్ట్రైకింగ్‌ఫోర్స్ మోహరింపు, సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు.


## సుందిళ్లలో నాలుగో వార్డులో ఆర్ల ప్రణీత విక్టరీ



**గోదావరిఖని, డిసెంబర్ 11 (నినాదం):** సుందిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికల్లో నాలుగో వార్డులో ఆర్ల ప్రణీత, మనోజ్ కుమార్ ఘన విజయం సాధించారు. భారీ మెజారిటీతో గెలుపొందిన ఆమె, తమ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకుంటానని, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని ప్రణీత హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను

# అధిక మెజార్టీతో గెలిపించాలి



**కాగజ్ నగర్ డిసెంబర్ 11(నినాదం):** బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకి తిరుగుతూ, బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న మన్నెంపల్లి మల్లేష్ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించలని ఆర్ఎస్పి కోరారు మోసపూరిత హామీల తోటి ప్రభుత్వం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి చెంపచెల్లుమనే విధంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు రాష్ట్రంలోనే సిర్పూర్ నియోజకవర్గ మొదటి అసెంబ్లీ స్థానం నుండి అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలిపించి కేసిఆర్ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎంఎస్ సలీం, కొంగ సత్యనారాయణ, సీనియర్ నాయకులు హర్షద్ హుస్సేన్, మండల ఇన్చార్జి నక్క మనోహర్ మండల అధ్యక్షులు భూస సారయ్య, ఉమ్మెర లింగయ్య ఉమ్మెర బాలకృష్ణ, భూస శంకర్, లతోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు

# నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రభాగంలో నిలవాలి

**నాణేల పరంపరకు దక్షిణ భారతం ప్రసిద్ధి**


**నాణేల అధ్యయనం అంటే ఆలోచనలను అధ్యయనం చేయడమే**

**న్యూ మిస్ మ్యాటిక్స్ జాతీయ సెమినార్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**




**హైదరాబాద్, డిసెంబర్ 11 (నినాదం) :** న్యూ మిస్ మ్యాటిక్స్ (నాణేల అధ్యయనం), వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో ఏర్పాటుచేసిన (దక్షిణ భారతదేశ నాణేలు మరియు ఆర్థిక వ్యవస్థ) అనే అంశంపై న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు రెండు రోజులు జరిగే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఒక చిచ్చరపిడుగులా కొత్త ఆలోచనలను రగిలించే వేదిక కావాలని నా ఆశ అన్నారు. వివిధ సంస్థల మధ్య సహకారం పెరగాలి, యువ పరిశోధకులు అంతర్జాతీయ అధ్యయనాలపై దృష్టి పెట్టాలి, న్యూ మిస్ మ్యాటిక్స్, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ ముందంజలో నిలవాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. వారసత్వ ఆధారిత పరిశోధనకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనం, సంస్కృతి సంరక్షణ, జ్ఞాన ఉత్పత్తిలో కేంద్రీకృత హబ్గా తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. దక్షిణ భారతదేశానికి ప్రపంచంలోనే అత్యంత సమృద్ధిగా నాణేల పరంపర ఉంది అని డిప్యూటీ సీఎం తెలిపారు. శా తవాహనులు, ఇక్ష్వాకులు తమ వాణిజ్య నెట్వర్క్లను నాణేల ద్వారా విస్తరించగా, కాకతీ యుల నుండి విజయనగర సామ్రాజ్యపు వైభవం వరకు మన ప్రాంతపు నాణేలు ఆవిష్కరణ, కళా త్మకత, నైపుణ్యమైన రాజ్యపాలనకు ప్రతీకగా నిలిచాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ నాణేలు మనతో మాట్లాడతాయి, కొన్నిసార్లు బిగ్గరగా ఈ కాలపు వస్తు వ్యవస్థలు, ముద్రలు, సాంకేతికత, వాణిజ్య ప్రాధాన్యతలు, రాజకీయ దృక్పథం గురించి ఎన్నో విషయాలను వివరిస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సదస్సు స్వతహాగానే చాలా ప్రత్యేకమైనది. వారసత్వ శాఖ ఇంతకు ముందు పురావస్తు మ్యూజియంల శాఖ114 ఏళ్ల ప్రయాణంలో తొలిసారిగా నాణేలపై మాత్రమే సర్వాంగ సుందరమైన జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. సామ్రాజ్యాలు ఉదయించడం మరియు అస్తమించడం చూసిన ఈ శాఖకు ఇది నిజంగా ఒక అద్భుతమైన మైలురాయి అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సదస్సు తెలంగాణకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకూ గర్వకారణం అన్నారు. న్యూ మిస్ మ్యాటిక్స్ అంటే చేతిలో పట్టుకునే చిన్న చిన్న లోహపు ముద్రల అధ్యయనం మాత్రమే అనిపించవచ్చు. కానీ ఒక నాణెం పైకి చూస్తే అది ఒక చిన్న ప్రపంచమే కనిపిస్తుంది అన్నారు. నాణేలు మన పురాతన "కంప్రెస్డ్ డేటా" లాంటివి అని తాను తరచూ భావిస్తుంటానని తెలిపారు. కొద్ది గ్రాముల లోహంలో ఆ కాలం ఆర్థిక వ్యవస్థ, రాజు ఆశయాలు, సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్య మార్గాలు, ధార్మిక చిహ్నాలు, దౌత్య సంబంధాలు అన్నీ అందులో నిక్షిప్తం అయి ఉంటాయి అన్నారు. పురావస్తు శాస్త్రవేత్తలు జడ్ఐపి ఫైల్ను కనుక్కుంటే దానికి 'కాయిన్' అన్న పేరు పెట్టేవారేమో అనిపిస్తుంది అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ రోజుల్లో భారత్ డిజిటల్ చెల్లింపుల్లో, ఫింటెక్ ఆవిష్కరణల్లో ప్రపంచాన్ని నడిపిస్తున్న సమయంలో పద్దెనిమిది పైసల కన్నా క్యూఆర్ కోడ్ లు ఎక్కువగా కనిపిస్తున్న సమయంలో మన ఆర్థిక ప్రయాణం ఎంత దూరం వచ్చిందో ఈ నాణేలు మనకు గుర్తుచేస్తున్నాయని తెలిపారు. వారసత్వం అంటే కేవలం వెనక్కి చూసుకోవడం కాదు నేటికీ ప్రభావం చూపుతున్న ఆలోచనల ఒక పెద్ద వలయం అర్థం చేసుకోవడమే అని తెలిపారు. నాణేలను అధ్యయనం చేయడం అంటే లోహాన్ని కాదు, ఆలోచనను అధ్యయనం చేయడం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. తెలంగాణ నుండి ఒకే ఒక నాణెం మనకు ఎంత చరిత్ర చెబుతుందో తెలుసుకోవచ్చు అన్నారు. కోటి లింగాలలో పురావస్తు శాస్త్రవేత్తలు ఒక అద్భుతమైన శా తవాహన సీసపు నాణాన్ని కనుగొన్నారు చూడడానికి అది సాదాసీదాగా కనిపించేది కానీ లోతుగా చూస్తే ఆశ్చర్యపరుస్తుంది అన్నారు. ఒక వైపు ఉజ్జయిని చిహ్నం, నాలుగు చిన్న వృత్తాలు (క్రాస్ ఆకారంలో), విశ్వ నియమం, నిరంతరతను సూచించే పురాతన భారత వాణిజ్య నెట్వర్క్ల్లో విస్తృతంగా ఉపయోగించిన చిహ్నం వంటివి ఉన్నాయి అన్నారు. మరో వైపు సరస్సు తీరానికి గోడలాగా లేదా స్థూప రైలింగ్ ఆకృతి దక్షిణ భారత బౌద్ధ కళలో కనిపించే ముద్ర అని వివరించారు. ఈ రెండు చిహ్నాల మధ్య ఒక బ్రాహ్మీ లిపి, ఒక శా తవాహన పాలకుడి పేరును సూచిస్తుంది. నేటి తెలంగాణ ప్రాంతంలో వారి ఉనికికి ఉన్న తొలితరపు ఆధారాలలో ఇదొకటి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇలాంటి చిన్న నాణెం మనకు ఏమి చెబుతుంది అంటే మొదట, తెలంగాణ పరధ్యాన ప్రాంతం కాదు, దక్కన్ వాణిజ్య వ్యవస్థలో కీలక కేంద్రం అనే విషయాన్ని స్పష్టం చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రెండవది రాజకీయ అధికారం, బౌద్ధం, వాణిజ్యం ఇవన్నీ ఎంతగా పరస్పరం అనుసంధానమై ఉన్నాయో చూపుతుంది అని వివరించారు. మూడవది ఆ నాణెం సీసంతో తయారు కావడం దక్కన్ లో లభ్యమైన లోహం మన పూర్వీకులు స్థానిక వనరుల ఆధారంగా అభివృద్ధి చేసిన ఆర్థిక వ్యవస్థలను ఎంతో నైపుణ్యంగా నిర్వహించారనేదనిర్వహించారనేది సూచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఒక్క నాణెంలోనే రాజకీయాలు, ఆధ్యాత్మికత, లోహశాస్త్రం, కళ, ఆర్థిక వ్యవస్థ వంటి అన్ని అంశాలు ఒకేచోట కలిసిపోయాయి అని వివరించారు. ఆధునిక చరిత్రకారుడు ఈ చిన్న లోహపు ముక్క చెప్పే విషయం చెప్పడానికి పేజీల తరబడి రాయాల్సి ఉంటుంది అన్నారు. అందుకే ఇక్కడున్న పరిశోధకులు, విద్యార్థులు దరికీ నా హృదయపూర్వక అభినందనలు ఆర్థిక శాస్త్రం, సంస్కృతి, లోహశాస్త్రం, చరిత్ర అన్నీ కలిసే ఈ అద్భుత రంగాన్ని ఎంచుకున్నందుకు సభికులందరికి అభినందనలు తెలిపారు. సదస్సులో పాల్గొనే వారందరి మధ్య ఫలప్రదమైన చర్చలు, కొత్త స్నేహాలు, కొత్త అన్వేషణలు జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. మన శాస్త్రవేత్తలు, మన పూర్వీకుల చరిత్రను అర్థం చేసుకోవడానికి ఈ సదస్సులు మరింత విలువ చేకూరుస్తాయని అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. సమావేశంలో తెలంగాణ హెరిటేజ్ డైరెక్టర్ అర్జునరావు, న్యూ మిస్ మ్యాటిక్ ఇండియా సొసైటీ చైర్మన్ డాక్టర్ డి. రాజారెడ్డి, న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీలు ప్రొఫెసర్ పి.ఎన్. సింగ్, ప్రొఫెసర్ బింద దత్తాత్రేయ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందా ఏన్ ఎట్టి హిస్టారిక్ సైట్ ఇన్ తెలంగాణ, ఆర్ట్, ఆర్కిటెక్చర్ ఇతర పుస్తకాలను వేదికపై ఉన్న ప్రముఖులతో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు.

# వెంకట ప్రణీత్ డెవలపర్స్పై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసుల వినతి



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు వెంకట ప్రణీత్ డెవలపర్స్ వారు నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవనం సెల్లార్ తీయడం వలన సీసీ రోడ్డు కుంగిపోయిందని, విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయని, సీసీ కెమెరాల నెట్ వర్క్ దెబ్బతిన్నదని, వాటిని పునరుద్ధరించి వెంకట ప్రణీత్ డెవలపర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు గురువారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గౌతమి నగర్, చుట్టుపక్కల కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి ఇక్కడ నివాసిస్తున్నామని, అందరికి 60 ఫీట్ల రోడ్డు అని చూపించి అనుమతులు ఇచ్చారు. కానీ వెంకట ప్రణీత్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు మాత్రం వారికి 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ అని చూపించి జి౦37 ఫ్లోర్ల బహుళ అంతస్థుల నిర్మాణం కొరకు అనుమతులు ఇచ్చారని, ఇట్టి దొడ్డిదారిన తెచ్చుకున్న పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు వరకు మాత్రమే భవన నిర్మాణములకు అనుమతులు ఇవ్వాలని, ఒక బిల్డర్ కోసం అనేక మంది పొట్ట కొట్టడం భావ్యం కాదని అన్నారు. తమరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పర్మిషన్ రద్దు చేసేంత వరకు పోరాడుతామని కాలనీ వాసులు ముక్తకంఠంతో తెలియచేసారు. అధికారులు చుట్టపు చూపుగా వచ్చారు కానీ ఫలితం శూన్యం అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి వ్యాపార లబ్ధి కోసం స్వప్రయోజనాల కోసం అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించి అక్రమ పద్ధతిలో తీసుకున్న అనుమతులు వెంటనే రద్దు చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు తెచ్చుకొని బహుళ అంతస్థులు నిర్మిస్తున్న ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. గౌతమి నగర్ కాలనీ వాసులకు అన్ని విధాలుగా అండగా నిలబడుతానని, ఏ ఇబ్బంది వచ్చినా మీకు ఎల్లవేళ్ళలో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌతమీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు గంగాధరం, జనరల్ సెక్రటరీ నర్సింహ రావు, వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర, శివ సుబ్రమణ్య రాజు, జాయింట్ సెక్రటరీ రవి మోహన్ రెడ్డి, శ్రీనివాసరావు, ట్రెజరర్ కుమార స్వామి, స్పెషల్ అడ్వైజర్ కృష్ణ కాంత్, ఎక్జిక్యూటివ్ మెంబర్లు విద్య సాగర శర్మ, గణేష్ బాబు, పాలడుగు రాంబాబు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, మహేందర్, సాయి వంశీ, సత్యనారాయణ, రవి కుమార్, ఓం ప్రకాష్, బాలకృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**




**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 11 (నినాదం) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం మొదటి విడుతలో రంగారెడ్డి జిల్లాలో 7 మండలాలో ఎన్నికలు నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికా రులకు సూచించారు. పోలింగ్ నిర్వ హణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలిం చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారం దరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి అనుమతించకూడదనీ కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్ని కల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా గురువారం మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు.

# మృతుల కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ 10,000 ఆర్థిక సాయం

**మహేశ్వరం డిసెంబర్ 11 (నినాదం) :** కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ కి చెందిన ఈర్లపల్లి రాములు బుధవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాములు మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి రాములు కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు ముదివెన్ గ్రామానికి చెందిన కొంక సాయి కృష్ణ గౌడ్ అనారోగ్యంతో మరణించారు వారి పార్థవ దేహానికి పూల మాలేసి నివాళులర్పించి వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య నాయకులు పొట్టి శీను రాజు ముత్యాలు బిక్షపతి పర్వతాలు రాఘవరెడ్డి వినోద్ జంగయ్య గోపాల్ మహేష్ యాదవ్ సతీష్ రెడ్డి శంకర్ జాంగిర్ శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

# అఖండ-2 నుంచి శివశివ సాంగ్ విడుదల

**నేడు థియేటర్లలలో విడులకు సిద్ధం.. శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బోయపాటి**




మరికొన్ని గంటల్లో 'అఖండ 2'తో థియేటర్లలో సందడి చేసేందుకు బాలకృష్ణ సిద్ధమయ్యారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 12న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులోని 'శివ శివ..' అంటూ సాగే ఎమోషనల్ ఆడియో సాంగ్ను విడుదల చేసింది. ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి లిరిక్స్ రాయగా.. కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించారు. ప్రస్తుతం తెలుగు సినీ ప్రేక్షకులంతా ఏ సినిమా కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'అఖండ 2: తాండవం' చిత్రం డిసెంబర్ 5న విడుదల కావలసి ఉన్నా పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తున్న ఈ సీక్వెల్కు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. విడుదల వాయిదా పడినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్ మాత్రం రెండింతలు పెరిగింది. తాజాగా తెరుచుకున్న లిమిటెడ్ బుకింగ్స్తోనే అఖండ 2 ఏ రేంజ్లో ర్యాంపేజ్ చేస్తుందో స్పష్టమైంది. అనకాపల్లి నుంచి అమెరికా వరకు..ఎక్కడ చూసినా బాలయ్య సినిమాకే భారీ డిమాండ్. తెలుగు స్టేట్స్లో ఇంకా అన్ని షోలు ఓపెన్ కాకపోయినా, బుక్ మై షోలో లక్షల్లో టికెట్లు అమ్ముడైపోతున్నాయి. ఈ హడావిడి చూస్తుంటే ఆడియెన్స్లో ఉన్న మ్యాడ్నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకముందే అఖండ 2 భారీ టికెట్ సేల్ సాధించింది. పూర్తి బుకింగ్స్ ఓపెన్ చేయగానే రికార్డు ఓపెనింగ్స్ పక్కానే అని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాలో సంయుక్తా మీనన్ హీరోయిన్ కాగా, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటించారు. థమన్ సంగీతం అందించారు. 14 రీల్స్ ప్లస్ నిర్మించిన ఈ చిత్రం బంపర్ హిట్ కొట్టడం ఖాయమే అంటున్నారు. 'అఖండ' లానే ఈ సీక్వెల్ కూడా థియేటర్లలో ఓ తాండవమే సృష్టించబోతోందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. సంబంధిత వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

# నాలుగు పతకాలతో గట్టి సమాధానం



టాలీవుడ్లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అసలు సిసలైన ÷టైర్గా నిలుస్తోంది. కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్ తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రము ఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్పై, వయసుపై, వర్కౌట్పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ పాల్గొన్న ఆమె, ట్రోలర్స్కు ఘాటు సమాధానం ఇచ్చింది.

# చిన్మయి మార్ఫింగ్ ఫోటోతో ట్రోల్

**గట్టిగా రిప్లై ఇస్తూనే.. పోలీసులకు ఫిర్యాదు**



సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దాడులకు సింగర్ చిన్మయి శ్రీపాద మరోసారి గట్టి సమాధానం ఇచ్చారు. మహిళల హక్కులు, భద్రత వంటి అంశాలపై గళమెత్తే చిన్మయి తరచూ ట్రోలింగ్కు గురయ్యే విషయం తెలిసిందే. అయితే ప్రతిసారి ధైర్యంగా స్పందిస్తూ, ట్రోలర్లను ఎదుర్కొనే తీరుతో ఆమె పలుమార్లు ప్రశంసలు పొందారు. తాజాగా ఆమెపై మార్ఫింగ్ ఫోటోలతో దాడి చేసిన వ్యక్తులపై చిన్మయి ఘాటుగా స్పందించి వీడియోను షేర్ చేశారు. చిన్మయి తన మార్ఫింగ్ చేసిన ఫోటోను, దాన్ని షేర్ చేసిన అకౌంట్ స్క్రీన్షాట్ను పోస్ట్ చేస్తూ, వెంటనే పోలీసులకు కంప్లయింట్ చేసినట్లు తెలిపారు. గత 8-10 వారాలుగా కొంతమంది డబ్బులు తీసుకుని తనను, తన కుటుంబాన్ని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని వీడియోలో పేర్కొన్నారు. ఈరోజు నాకు మార్ఫ్ చేసిన ఫోటో పంపించారు. వెంటనే పోలీసులకు ట్యాగ్ చేశాను. చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో ముఖ్యం కాదు. కానీ ఇలాంటి వ్యక్తులు అమ్మాయిలను, వారి కుటుంబాలను వేధించకుండా ఉండేందుకు ఈ వీడియో చేస్తున్నాను' అని ఆమె స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ రిలీజ్ సమయంలో చిన్మయి, ఆమె భర్త రాహుల్ రవీంద్రన్పై నెటిజన్లు తీవ్ర విమర్శలు, అసభ్య కామెంట్లు చేశారు. రాహుల్ ..మంగళసూత్రం గురించి మాట్లాడిన పాత వీడియోను బయటకు తీసి, దారుణమైన పదజాలంతో దూషించారు. ఈ సందర్భంలో చిన్మయి మహిళల భద్రతపై వ్యాఖ్యానించడంతో మరింతగా ట్రోలింగ్ జరిగింది. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్కు ఎక్స్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇప్పుడు షేర్ చేసిన తాజా వీడియోలో కూడా చిన్మయి కొంతమంది నెటిజన్ల పేర్లు ప్రస్తావిస్తూ, 'పుట్టిన పిల్లలు చనిపోవాలని కోరుకునే ఇటువంటి అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చి పెళ్లి చేయాలా?' అంటూ ప్రశ్నించారు. మార్ఫింగ్ ఫోటోలు వచ్చినప్పుడు భయపడకుండా, వెంటనే తమ కుటుంబ సభ్యులకు చెప్పి పోలీసులకు ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు.చిన్మయి షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# చిరుతలో రామ్చరణ్లా ఉన్న రోషన్ కనకాల

**మోగ్లీ ప్రీ రిలీజ్ వేడుకల్లో నటుడు రానా కితాబు**



రోషన్ కనకాలను చూస్తుంటే తనకు 'చిరుత'లో రామ్ చరణ్ను చూసినట్లు ఉందని నటుడు రానా అన్నారు. రోషన్ కనకాల హీరోగా సందీప్ రాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మోగ్లీ 2025'. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయిక. డిసెంబర్ 13న విడుదల కానుంది. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఆ వేడుకకు రానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇదిలావుంటే రానా, విష్ణు విశాల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అరణ్య'. ప్రభు సాల్మన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అడవి, ఏనుగుల రక్షణ కోసం పాటుపడే వ్యక్తిగా రానా నటించారు. తాజాగా రానా ఆ సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకున్నారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశంలోకి ఏనుగుల గుంపు వచ్చిందని చెప్పారు. అరణ్య షూటింగ్ కోసం ఆరు నెలలు అడవిలో ఉన్నాం. మేము కొన్ని సన్నివేశాలను ఏనుగులు ఉండే ప్రాంతంలో చేశాం. సాయంత్రం సమయానికి వెళ్లిపోవాలి అన్నారు. అనుకున్న టైమ్కు మన షూటింగ్లు ఎప్పుడూ ముగించరని అందరికీ తెలిసిందే. దీంతో రాత్రి వరకూ అక్కడే ఉన్నాం. నేను సన్నివేశంలో భాగంగా దూరంగా ఉన్నాను. సడన్గా అందరూ గబగబా వెళ్లిపోతున్నారు. ఎందుకు ఇలా పరిగెడుతున్నారు అని చూసేసరికి ఏనుగులు మా వైపునకు వస్తున్నాయి. దీంతో నేను, మరికొంతమంది వాటికి కనిపించకుండా చెట్ల చాటుకు వెళ్లాం.

# దురంధర్పై హృత్రిక్ ప్రశంసలు



ఇటీవల విడుదలైన ధురంధర్ ప్రశంసలు అందుకుంటుంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు ఈ చిత్రంపై రివ్యూ ఇవ్వగా తాజాగా హృతిక్ రోషన్ దీని గురించి మాట్లాడారు. అయితే, ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తప్పుపడుతున్నారు. సినిమా చాలా బాగుందన్న హృతిక్ ఇందులో చూపించిన రాజకీయ అంశాలను తాను అంగీకరించనని అన్నారు. నాకు ఈ చిత్రం చాలా నచ్చింది. ఇంత గొప్ప కథను ప్రేక్షకులకు అందించినందుకు చిత్ర బృందానికి అభినందనలు. హృదయానికి హత్తుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. కథను తెరకెక్కించిన విధానం మెప్పించింది. సినిమా అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇందులో చూపించిన రాజకీయపరమైన అంశాలను నేను అంగీకరించలేకపోతున్నా. కానీ, దర్శకులు కొన్ని విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి కాబట్టి అలా రూపొందించారని నేను భావిస్తున్నా. నేను ఈ చిత్రాన్ని ఆస్వాదించాను. దీనినుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని హృతిక్ అన్నారు.

# ఓటిటిలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'




అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదలై పెద్దగా ఆడియన్స్ను ఆకట్టుకోలేకపోయింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జానర్ను ఎంచుకున్న నరేష్ ఈ సినిమా ద్వారా విభిన్నమైన ప్రయోగం చేశాడు. నాని కసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్గా నటించగా, కథను ప్రముఖ రచయిత, దర్శకుడు పొలిమేర అందించారు. టీజర్, ట్రైలర్ విడుదలైనప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అల్లరి నరేష్ కామెడీ హీరో ఇమేజ్ నుంచి బయటకు వచ్చి సీరియస్ హారర్ జానర్లో అడుగుపెడుతుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. కథనం రొటీన్గా ఉందని, హారర్ ఎలిమెంట్స్ కూడా పెద్దగా కనెక్ట్ కాలేదని ప్రేక్షకులు పేర్కొన్నారు. దీంతో చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపడంలో విఫలమైంది. బాక్సాఫీస్ కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరకపోవడంతో మేకర్స్ పెద్దగా గ్యాప్ లేకుండా ఈ సినిమాను ఓటిటీలోకి తీసుకువచ్చారు. ప్రముఖ డిజిటల్ ప్లాట్ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాకు ఓటిటీ హక్కులు దక్కించుకుంది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787